


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 22 డిసెంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 61

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుక్ల దశమి ఉ.9.37, అశ్వని రా 11.02, వర్జ్యం. రా.7.14 నుంచి 9.46 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.37 నుంచి 9.21 వరకు తిరిగి మ.12.18 నుంచి 1.02 వరకు

# వేడెక్కిన అసెంబ్లీ




## పరస్పరం దూషణలపర్వం

● ఎంఐఎం వర్సెస్ కాంగ్రెస్ ● అక్బరుద్దీన్ వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్ ● వెల్ లోకి దూసుకెళ్లిన బిఆర్ఎస్, మజ్లిస్ సభ్యులు ● అక్బరుద్దీన్ ముస్లింల ప్రతినిధి కాదన్న ముఖ్యమంత్రి ● కాంగ్రెస్ మైనార్టీలకు టికెట్లు ఇస్తే ఓడించేందుకు ప్రయత్నించారని ధ్వజం ● బిల్లుల ఎగవేతలో హరీష్ రావు, కేసీఆర్, అక్బరుద్దీన్ ముందంజలో ఉన్నారంటూ వ్యాఖ్య

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ఆరో రోజైన గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ వర్సెస్ ఎంఐఎం అన్నట్లుగా సభ జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి , ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ మధ్య మాటల యుద్ధం జరిగింది. సభలో అక్బరుద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము ఎవరికి భయపడేది లేదని, కిరణ్ కుమార్ రెడ్డి జైల్లో పెట్టినా భయపడలేదన్నారు. మరోవైపు, సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అక్బరుద్దీన్ ఎంత సేపు మాట్లాడినా అభ్యంతరం లేదన్నారు. చర్చ పక్కదోవ పట్టకుండా చూడాలన్నారు. అంతేగాక, విద్యుత్ బిల్లుల ఎగవేతలో సిద్దిపేట మొదటి స్థానంలో ఉండగా, రెండు, మూడు స్థానాల్లో గజ్వేల్, హైదరాబాద్ సౌత్ పాతబస్తీ ఉన్నాయని రేవంత్ చెప్పారు. విద్యుత్ శాఖపై శ్వేతపత్రంపై చర్చ సందర్భంగా ఈ మేరకు వ్యాఖ్యానించారు. సిద్దిపేట, గజ్వేల్, హైదరాబాద్ సౌత్ నుంచి ఎన్నికైన వారే గత తొమ్మిదేళ్లు తెలంగాణను పాలించారు.



వివరాలు లోపలి పేజీల్లో





## విద్యుత్ రంగ ఆర్థిక పరిస్థితి దారుణం

● రూ. 81 వేల 516 కోట్ల నష్టాల్లో డిస్కంలు ● విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థలకు రూ. 28,673 కోట్ల బకాయిలు ● ప్రభుత్వంలోని వివిధ శాఖలు రూ. 28,842 కోట్ల బకాయిలు ● రూ. 14,193 కోట్లు సాగునీటి శాఖ బకాయి ● విద్యుత్ కొనుగోళ్లలో ఇబ్బందులకు ఈ బకాయిలే ప్రధాన కారణం ● ప్రభుత్వం రూ. 14,928 కోట్ల సర్దుబాటు ఖర్చులు చెల్లించక పోవటం డిస్కంల ఆర్థిక పరిస్థితిని కుంగదీసింది ● తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి జెన్‌కోలో విద్యుత్ సామర్థ్యం 4,365.26 మెగావాట్లు ● బీఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టి పూర్తి చేసింది కేవలం 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ మాత్రమే ● అసెంబ్లీలో విద్యుత్‌పై శ్వేతపత్రం విడుదల చేసిన భట్టి విక్రమార్క

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# అవి కేవలం ఆరోపణలే



6 లో

● ఏ మతంపైనా, మైనారిటీ వర్గంపైనా వివక్ష లేనే లేదు ● భారత్‌ను సురక్షిత దేశంగా భావిస్తున్న మైనారిటీ వర్గాలూ ఉన్నాయి ● అవి ఇక్కడే స్థిరపడ్డాయి ● భారత్‌లో వివక్షపై ప్రధాని మోడీ స్పందన

భారత్‌లో కొన్ని వర్గాలపై వివక్ష చూపుతున్నారనే వాదనను ప్రధాని నరేంద్ర మోడీ తోసిపుచ్చారు. ఈ మేరకు ఆంగ్ల పత్రిక 'ఫైనాన్షియల్ టైమ్స్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యలు చేశారు. భారత్‌లోని మైనారిటీ వర్గాలపై వివక్ష గురించి అడిగిన ప్రశ్నకు మోడీ సమాధానం ఇచ్చారు. భారత జనాభాలో అతి తక్కువ శాతం ఉన్న పార్సీ ప్రజల ఆర్థిక ప్రగతిని ఉదహరించారు. అలాగే, కొన్ని మైనారిటీ వర్గాలు తమ జీవనానికి భారత్ సురక్షితమైన దేశంగా భావించి ఇక్కడే స్థిరపడ్డాయన్నారు. భారతీయ సమాజం ఏ మతం, మైనారిటీ వర్గంపై వివక్ష చూపడం లేదని స్పష్టం చేశారు. భారత్‌లో మైనారిటీలను అణచివేస్తున్నారన్న విమర్శలపై కూడా ప్రధాని మోడీ స్పందించారు. 'వివిధ రకాల వేదికలపై విమర్శకులు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడిస్తారు. అటువంటప్పుడు ఆరోపణలకు సమాధానం చెప్పి వాటిని ఖండించే హక్కు కూడా అవతలి పక్షానికి ఉంటుంది' అని ప్రధాని గుర్తు చేశారు. భారత్‌లో ప్రజాస్వామ్యం బలహీనంగా ఉందన్న విమర్శలను ప్రధాని తోసిపుచ్చారు. అటువంటి ఆరోపణలు చేయడం అంటే ప్రజాస్వామ్య విలువలపై పౌరులకు ఉన్న నిబద్ధతను చులకన చేసినట్లే అని మోడీ అన్నారు.

## పార్లమెంట్ భద్రత సిఐఎస్ఎఫ్‌కు



6 లో

● ఢిల్లీ పోలీసుల నుంచి సిఐఎస్ఎఫ్‌కు బదలీ ● భద్రత వైఫల్యంతో పార్లమెంట్ సెక్యూరిటీపై కేంద్రం కీలక నిర్ణయం ● 13 నాటి ఘటనల నేపథ్యం

ఇటీవల పార్లమెంట్‌లో జరిగిన భద్రత వైఫల్యం దేశ వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. పటిష్ఠ బందోబస్తు కలిగి ఉండే పార్లమెంట్ భవనం ఆవరణలో, లోక్‌సభలోకి దుండగులు ప్రవేశించి స్మోక్ బాంబులతో దాడి చేయడం యావత్ దేశాన్ని తీవ్ర విస్మయానికి గురి చేసింది.

## అంతా ఇంతే!




గత ప్రభుత్వం అప్పులు
ఈ ప్రభుత్వానికి తిప్పలు

## దేశంలో పెరుగుతున్న కొవిడ్ జేఎన్.1 వేరియంట్ కేసులు



8 లో

● మళ్లీ కలవరపెడుతున్న కరోనా ● దేశంలో గత 24 గంటల్లో 358 కేసుల నమోదు ● కేరళలో ముగ్గురి మృతి ● జేఎన్.1 కేసుల్లోనూ పెరుగుదల

## పారదర్శకంగా నిర్ణయాలు



6 లో

● అధికారులకు స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి
● వ్యవసాయ, నీటిపారుదల రంగాలపై సమీక్ష

సాగు నీటి రంగానికి సంబం దించి ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వ్యవసాయ, నీటిపారుదల రంగాలపై మంత్రులు తుమ్మల, ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. 1956 నుంచి 2014 వరకు, 2014 నుంచి 2023 వరకు నిర్మించిన ప్రాజెక్టులు, వాటి నిర్మాణ వ్యయాలు, ప్రాజెక్టుల వారీగా సాగులోకి తెచ్చిన ఆయకట్టు వివరాలను అధికారుల ద్వారా సీఎం తెలుసుకున్నారు.



## అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరిస్తాం

విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని అంగన్వాడీ అక్క, చెల్లెమ్మల డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని, మూడు నెలల సమయంలో అన్నింటికి పరిష్కారం చూపిస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఇటీవల మంత్రుల బృందం, అధికారులతో జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చిన అన్ని అంశాలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. వీటిపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని, అక్కడ నుంచి స్పందన వచ్చిన వెంటనే అధ్యయనం చేసి అక్క, చెల్లెమ్మలు కోరిన మాదిరిగానే నిర్ణయం తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి సూచించిన పలు అంశాలను వివరించారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ 15న మంత్రుల బృందంతో సహా వివిధ స్థాయిల్లోని యూని యన్ల ప్రతినిధులతో ప్రభుత్వం అనేక చర్చలు జరిపిందని వెల్లడించారు. మానవతా దృక్పథంతో స్పందించి తక్షణమే విధుల్లో చేరాలి : సేవా ముగింపునకు ఇచ్చే ప్రయోజన మొత్తాన్ని రూ.50,000 నుంచి 1,00,000 వరకు అంగన్వాడీ కార్యకర్తకు, అంగన్వాడీ హెల్పర్కు రూ.20 వేల నుంచి 40 వేల వరకు పెంచడం. అంగన్వాడీ సహాయకులను వర్కర్లుగా పదోన్నతి కల్పించుటకు ప్రస్తుతం ఉన్న 45 సంల వయస్సును 50 సంవత్సరాలకు పెంచడం. భారత ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పదవీ విరమణ వయస్సును 60-62 సంవత్సరాలకు పెంచడం. సీడీపీవో స్థాయి గల ప్రాజెక్ట్ స్థాయి అధికారి వద్ద జరిగిన సమావేశాలకు టీఏ, డీఏ బిల్లులను అందించడం. ప్రోత్సాహకాలను అందించిందని మంత్రి వివరించారు.

# మంచి చేస్తుంటే విష ప్రచారం

● పిల్లలకు ఇచ్చే ఆస్తి చదువు మాత్రమే ● పేదలకు మంచి చేస్తుంటే ఎందుకీ కడుపు మంట ?
● ట్యాబుల పంపిణీ దశాబ్దంలోనే గొప్ప మార్పు ● నాకు కొండంత అండ అడవితల్లి బిడ్డలు
● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అల్లూరి జిల్లా నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : విద్యార్థులకు మంచి చేస్తుంటే విష ప్రచారం చేస్తున్నారని, విద్యార్థులకు చెడు చేస్తున్నామంటూ తప్పుడు రాతలు రాశారంటూ ఎల్లో మీడియాపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. గిట్టని వాళ్లు జగన్ దుబారా చేస్తున్నాడంటూ మాట్లాడుతున్నారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు ఈ స్థాయిలో ఖర్చుచేయలేదు. ఖర్చు చేసే ప్రతీ రూపాయి భావితరాల కోసమే అని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎనిమిదో తరగతి విద్యార్థులకు వరుసగా రెండో ఏడాది కూడా రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్స్ పంపిణీ చేపట్టింది. పేదింటి పిల్లలు అంతర్జాతీయ వేదికపై తమ సత్తాచాటాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం మేరకు రూ.620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ గల 4,34,185 ట్యాబ్స్‌ను 9,424 పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయనుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి నుంచి సీఎం జగన్ గురువారం ఈ పంపిణీని ప్రారంభించారు.

దిగజారుడు రాతలు రాయొద్దని చెబుతున్నా : పిల్లలకు ఇచ్చే ఆస్తి చదువు మాత్రమే. విద్యార్థులకు మంచి చేస్తుంటే విష ప్రచారం చేస్తున్నారు. విద్యార్థులకు చెడు చేస్తున్నామంటూ తప్పుడు రాతలు రాశారు. పేద విద్యార్థులపై విషం కక్కొద్దని చెబుతున్నా. దిగజారుడు రాతలు రాయొద్దని చెబుతున్నా. పేద పిల్లల చేతిలో ట్యాబ్‌లు ఉంటే చెడిపోతారంట. పేద విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో చదవద్దా?. పేద పిల్లలు ఇంగ్లీష్ మీడియం చదివితే తెలుగు అంతరించుకుపోతుందట. పేదలకు మంచి చేస్తుంటే మీకెందుకు ఈ కడుపుమంట. పేదల పిల్లలకు మంచి చేస్తుంటే కొందరు ఏడుస్తున్నారు. ఇటువంటి దిక్కుమాలిన రాజకీయాలతో యుద్ధం చేస్తున్నామని సీఎం జగన్ ధ్వజమెత్తారు.

మన పిల్లలే మన భవిష్యత్..మన వెలుగు : ఈ రోజు ఇక్కడ నా ఎదుట ఉన్న పిల్లలు, రాష్ట్రంలో ప్రతి ఇంట ఉన్న పిల్లలు.. వీరే మన భవిష్యత్. వీరంతా మన వెలుగులు. వీరంతా మన తర్వాత, మనం వెళ్లిపోయిన తర్వాత కూడా మన రాష్ట్ర భవిష్యత్తును నిలిపే మన వారసులు. వీరి భవిష్యత్తు గురించి ఆలోచించి.. మన రాష్ట్రంలో ఉన్న ప్రతి బిడ్డ, ప్రపంచంలో పోటీపడే పరిస్థితిలోకి రావాలి. ఆ పోటీలో మన పిల్లలు గెలవాలని ఆశిస్తూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే 55 నెలలుగా ప్రతి అడుగు కూడా ఒక విప్లవాత్మక మార్పును తీసుకొచ్చే దిశగా పడింది. అందులో భాగంగానే వరుసగా రెండో ఏడాది ఈ రోజు ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న 8వతరగతి పిల్లలకు ట్యాబులిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం.

రాష్ట్ర వ్యాప్తంగా 10 రోజులు ట్యాబుల పంపిణీ : రాష్ట్రవ్యాప్తంగా 10 రోజుల పాటు ప్రతి ఎమ్మెల్యే ప్రతిమండలాన్ని సందర్శిస్తూ...ఈ కార్యక్రమంలో పాల్గొనేటట్టుగా 10 రోజులపాటు 8వతరగతి పిల్లలకు ట్యాబులిచ్చే కార్యక్రమం జరుగుతుంది. ఇవాళ మనం ఇచ్చేవి కేవలం ట్యాబులు మాత్రమే కాదు. ప్రతి చెల్లెమ్మకూ ఒక మంచి అన్నగా, ప్రతి పిల్లాడికి,పాపకు ఒక మంచి మేనమామగా మన పిల్లలు మీద, మన పేద కుటుంబాల మీద మమకారంతో, తరతరాల పేదరికం సంకెళ్లు తెంచేందుకు, భవిష్యత్తును మార్చేందుకు తీసుకొస్తున్న అనేక గొప్ప మార్పుల్లో ఈ ట్యాబులు పంపిణీ కూడా గొప్ప మార్పుగా రాబోయే దశాబ్దకాలంలో నిల్చిపోతుంది. ఈ విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడులలో చదువుతున్న 8వతరగతి పిల్లలకు 4,34,185 మందికి రూ.620 కోట్లు ఖర్చు చేస్తూ మన పిల్లల చేతుల్లో ట్యాబులు పెడుతున్నాం. డిజిటల్‌విప్లవంలో భాగంగానే గతేడాది కూడా నా పుట్టిన రోజున రూ.686 కోట్లతో 5.18లక్షల ట్యాబులను పిల్లలకు, చదువులు చెబుతున్న టీచర్లకు పంపిణీ చేసాం. పిల్లలకు అవసరమైన బైజూస్ కంటెంట్‌ను కూడా ప్రతి ట్యాబులోనూ ఆఫ్‌లైన్‌లో సైతం పనిచేసేటట్టుగా అప్‌లోడ్ చేసి మరి ట్యాబులు పంపిణీ చేస్తున్నాం. ప్రతి పిల్లాడికి పాఠాలన్నీ పూర్తిగా, సులభంగా అర్థం అయ్యేటట్టుగా, కష్టాన్ని తగ్గించేటట్టుగా బైజూస్ కంటెంట్ లోడ్ చేసి పిల్లలకు అండగా నిలబడుతున్నాం. ఈ ట్యాబుల విషయంలో నేను పిల్లలకు చెబుతున్నా. ట్యాబులు రిపేరుకు వస్తే ఎవరూ కంగారుపడకండి. మీ హెడ్ మాష్టారు దగ్గరికి వెళ్లి చెడిపోయిందని రిపేరుకిచ్చినా, లేదా తల్లిదండ్రులతో పాటు గ్రామసచివాలయం దగ్గరకు వెళ్లి ఇచ్చినా రెండు చోట్ల రశీదు ఇస్తారు. వారం రోజుల్లోనే మీ ట్యాబ్ రిపేరు చేసి ఇస్తారు.ఒకవేళ రిపేరు చేయలేకపోతే ఇంకో ట్యాబు మీ చేతిలో పెడతారు. ఈ ట్యాబుల విషయానికొస్తే... ఇవి సెక్యూర్డ్ మొబైల్ డివైస్ మేనేజిమెంట్ అనే సాఫ్ట్‌వేర్ పెడ్డడం జరిగింది. దీనివల్ల పిల్లలు పాఠాలు, లెర్నింగ్‌కు సంబంధించిన అంశాలు మాత్రమే చూడగలుగుతారు. పిల్లలు ఏం చూశారు, ఏం చదివారు అన్నది టీచర్లకు, తల్లిదండ్రులకు ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా తెలుస్తుంది. కాబట్టి తల్లిదండ్రులకు ఎలాంటి ఆందోళన, భయాలు అవసరం లేదు. ఈ ట్యాబులన్నీ పిల్లలకు వాళ్ల చదువుల్లో మంచిచేసే ఒక గొప్ప ఇంధనంగా ఉంటుందని చెబుతున్నాను.

రూ.33వేల ఖరీదు చేసే ట్యాబ్, కంటెంట్ ఉచితంగానే : ఒక్కో పిల్లాడు చేతిలో పెడుతున్న ఈ ట్యాబ్ మార్కెట్ విలువ రూ.17,500. దీనికి తోడూ బైజూస్ కంటెంట్‌ను ఇస్తున్నాం. ఎవరైనా శ్రీమంతులు పిల్లలు వెళ్లి బైజూస్ కంటెంట్‌ను కొనుగోలు చేసి, డౌన్లోడ్ చేసుకోవాలంటే రూ.15వేలు కడితే తప్ప డౌన్లోడ్ చేసుకోలేని పరిస్థితి. అలాంటి ఈ కంటెంటెన్ ఉచితంగా డౌన్లోడ్ చేసి, ఈ ట్యాబులుతో సహా ఇస్తున్నాం. ఇవాళ 8వతరగతి విద్యార్థి తన చేతిలో పెట్టుకున్న ఈ ట్యాబ్, కంటెంట్ విలువతో కలువుకుంటే రూ.33వేలు విలువ చేస్తుంది.

మన పిల్లలు ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలని : ఈ పిల్లలందరికీ ఇంత ఖర్చు చేసి ఈ పిల్లల చేతుల్లో



ఎందుకు పెడుతున్నామంటే నా పిల్లలు దేశంలోనే కాదు ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా నిలవాలన్న తలంపుతో వాళ్ల మేనమామగా ఈ కార్యక్రమం చేస్తున్నాను. ఒకవైపు ట్యాబుల పంపిణీ చేస్తూనే మరోవైపున ప్రతి స్కూళ్లో 6వతరగతి నుంచి పైబడిన ప్రతి తరగతి గదినీ డిజిటలైజ్ చేసే కార్యక్రమంలో అడుగులు వేగంగా పడుతున్నాయి. నాడు నేడు పూర్తి చేసుకున్న 6వతరగతి నుంచి 12వతరగతి వరకు ఉన్న ప్రతి తరగది గదిలోనూ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్స్(ఐఎఫ్‌పి)లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి తరగతిగదినీ డిజిటలైజ్ చేసే కార్యక్రమం జరుగుతుంది.

నాడు నేడుతో సమూల మార్పులు : ఇందులో భాగంగా నాడు నేడు మొదటిదశ పూర్తి చేసుకున్న స్కూళ్లలో 15,715 స్కూళ్లలో 6వతరగతి ఆపై ఉన్న 32,213 క్లాస్‌రూంలలో ఇప్పటికే ఐఎఫ్‌పిలు పెట్టి డిజిటలైజ్ చేశాం. అదే విధంగా 1 నుంచి 5వతరగతి వరకు స్కూళ్లలో ఇంగ్లిషు ల్యాబ్‌లు తీసుకువచ్చాం. వాటన్నింటిలోనూ స్మార్ట్ టీవీలు ఏర్పాటులో భాగంగా .. దాదావు 10,038 స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేశాం. ఈ ఐఎఫ్‌పీలు, క్లాస్‌రూంల డిజిటల జేషన్ కోసం మొదటిదఫాలో చేసిన ఖర్చు రూ.427 కోట్లు. నాడునేడు రెండో దఫా పనులు ఇవాళ వేగంగా జరుగుతున్నాయి.

## మేరీమాత ఆలయంలో చంద్రబాబు దంపతుల ప్రార్థనలు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ గుణదలలో ఉన్న మేరీమాతను గురువారం టీడీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆయన భార్య భువనేశ్వరి దర్శించుకున్నారు. అలాగే సెమీ క్రిస్మస్ వేడుకల్లో చంద్రబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. చంద్రబాబు దంపతులతో పాటు వర్ల రామయ్య, దేవినేని ఉమా మహేశ్వర రావు, జవహర్, అశోక్ బాబు, నాగుల్ మీరా, కొల్లు రవీంద్ర తదితరులు కూడా ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకు ముందు విశాఖ నుంచి ఆయన విజయవాడకు చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయం వద్ద చంద్రబాబుకు టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి మేరీమాత ఆలయానికి వెళ్లారు.

## ఏపీలో రెండు రోజుల పాటు కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల పర్యటన




అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల బృందం రెండజుల పాటు ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనుంది. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్లు ధర్మేంద్ర శర్మ, నితేష్ వ్యాస్ సహా డిప్యూటీ ఎన్నికల కమిషనర్ హిర్దేశ్ కుమార్ల బృందం డిసెంబరు 22, 23 తేదీల్లో పర్యటిస్తుంది. సీఎస్, డీజీపీ, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం ఉంటుంది. 2024 ఓటర్ల జాబితా రూపకల్పనతో పాటు అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై ఈసీ బృందం సమీక్షించనుంది. జిల్లాల వారీగా ఓటర్ల జాబితా, ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పరిస్థితిపై జిల్లా కలెక్టర్లు నివేదికలు సమర్పించనున్నారు. ఈ నెల 23న సీఎస్, డీజీపీతో పాటు కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం అధికారులు ప్రత్యేకంగా భేటీ కానున్నారు.

## సీఎం హోదాలో ఇదే మీకు చివరి బర్త్‌డే



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి :ఏపీ ముఖ్యమంత్రి జగన్ కు టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రిపై విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి హోదాలో ఇదే మీకు చివరి బర్త్ డే అని ఎక్స్ వేదికగా ఆయన వ్యాఖ్యానించారు. మరో మూడు, నాలుగు నెలల్లో మీరు మాజీ సీఎం కాబోతున్నారని అన్నారు. ఇప్పటికే ఈ విషయం మీకు అర్థమయినట్టుందని... అందుకే ఒక్క రోజులో తమ పుట్టినరోజు ప్రకటనల పేరుతో సొంత పత్రిక కోసం రూ. 100 కోట్లు కొల్లగొట్టారని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ శాఖల నుంచి కోట్లు కుమ్మరించి శుభాకాంక్షలకు ప్రకటనలా? అని ఎద్దేవా చేశారు.

# సామాజిక న్యాయం అమలు చేసిన ఘనత జగన్‌దే

● పేదల జీవితాల్లో వెలుగు తెచ్చిన సీఎం జగన్ ● తండ్రిని మించిన తనయుడిగా జగన్ పాలన ● వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం జగన్ బర్త్‌డే వేడుకలు ● ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు
● పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి




గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, ఎంపీ నందిగం సురేష్, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం అమలు చేసిన ఘనత జగన్‌దేనన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి పేదల జీవితాల్లో వెలుగు తెచ్చిన నాయకుడు జగన్ అని పేర్కొన్నారు. తండ్రిని మించిన తనయుడిగా జగన్ పాలన అందిస్తున్నారు. పూర్తి పారదర్శకంగా సంక్షేమం పథకాలు అందించిన ఘనత జగన్‌దే. అవినీతికి తావులేకుండా, అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని సజ్జల పేర్కొన్నారు. తండ్రికి మించిన తనయుడుగా జగన్ పేరు తెచ్చుకున్నారు. పేదల చేయి పట్టుకుని నడిపిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆస్పత్రులు ఇలా అన్నీ అందుబాటులోకి తెచ్చారు. అన్నీ కళ్లముందే కనిపిస్తున్నాయి. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోచుకున్నారు. జగన్ పాలన పారదర్శకంగా జరుగుతోంది. వచ్చే ఎన్నికల కోసం మారీచశక్తులు మళ్లీ ఏకం అయ్యాయి. గతంలో మోసం తప్ప ప్రజలకు ఇంకేమీ చేయలేదు. ప్రజల కష్టాలు, కన్నీళ్ళు చూశానని లోకేష్ అంటున్నారు. మరి మంత్రిగా చేసినప్పుడు అవి కనపడలేదా?. అధికారంలో ఉన్న మిమ్మల్ని ప్రజలు ఈడ్చి కొట్టారు. అయినాసరే మళ్ళీ ప్రజలను నమ్మించేందుకు మళ్ళీ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎల్లో మీడియాని అడ్డుపెట్టుకుని ప్రజలను భ్రమల్లో ఉంచుతున్నారని సజ్జల మండిపడ్డారు.

ఘనంగా ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు : ముఖ్యమంత్రి, వైయ్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.య్స్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో కన్నులపండుగగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేక్ ను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి కట్ చేశారు. మంత్రి మేరుగ నాగార్జున, శాసనమండలిలో ప్రభుత్వ విప్ లేళ్లఅప్పిరెడ్డి, నందిగమ్ సురేష్ శాసనమండలి సభ్యులు పోతుల సునీత, కల్పలతారెడ్డి, శాసనసభ్యులు తిప్పేస్వామి, తెలుగు అకాడమి ఛైర్ పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి పలువురు పార్టీ నేతలు, కార్పోరేషన్ల చైర్మన్లు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కోట్లాది మంది హృదయాల్లో దివంగ్త నేత వైయ్స్ రాజ్శేఖర్డ్డి శాశ్వత స్థానం సంపాదించుకున్నారు. పేద వర్గాలు,బడుగు,బలహీన వర్గాల ప్రజలు వారి కాళ్ళపై వాళ్ళు నిలబడే విధంగా ప్రజల జీవితాల్లో పూర్తి మార్పు తీసుకుని రావటం అంత తేలిక కాదు. దీన్ని నిజం చేసి చూపించిన వ్యక్తులు అప్పుడు వైయ్స్ రాజశేఖర రెడ్డి అయితే నేడు ఆయన కుమారుడు వైయ్స్ జగన్ కే సాధ్యం అయిందన్నారు. తండ్రిని మించిన తనయుడిగా వైయ్స్ జగన్ ఎదగటం ఆయనపై నమ్మకం పెంచుకున్న ప్రజలందరికి గర్వ కారణం. వైయ్సాఆర్ కన్న కలలను నిజం చేస్తున్న వ్యక్తి జ్గన్ అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గతంలో రాజకీయపార్టీలు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలను ఓటు బ్యాంక్ గా చూసేవి కాని వైయస్సార్ సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సామాజిక న్యాయం అమలు చేసిన ఘనత వైయ్స్ జగన్‌దేనన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి పేదల జీవితాల్లో వెలుగు తెచ్చిన నేత వైయ్స్ జగన్ అని పేర్కొన్నారు. ప్రజలకు నేరుగా దాదావు మూడు లక్షల కోట్లు : ప్రభుత్వ జోక్యం లేకుండా స్వేచ్ఛగా బతికగలిగే అవకాశం ఈ రాష్ట్రంలోనే కనిపిస్తుందని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ప్రజలకు ఏం చేయనవసరం లేదు. చేసినట్లు నటిస్తే చాలని భావించే వ్యక్తి చంద్రబాబు మీడియాను అడ్డం పెట్టుకుని ఏదో చేసినట్లు ప్రజలకు భ్రమ కల్పించవచ్చని చంద్రబాబు భావిస్తారు. ఉన్న డబ్బులు కాంట్రాక్టర్లకు దోచి పెట్టి దానిలో నుంచి తన వాటా తీసుకోవచ్చన్నది చంద్రబాబు వైఖరి. వైయ్స్ జగన్ కు ఇవి చేతకావని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరికం 11 నుంచి 5 శాతానికి తగ్గించటంలో పేదల పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చినా వనరులను పేదలకు పంచి పెట్టడం వల్లే రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ నిలబడిందన్నారు. దాదావు మూడు లక్షల కోట్లు నేరుగా డీబీటీ రూపంలో ప్రజలకు అందించారని పేర్కొన్నారు.

అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు : అవినీతికి తావులేకుండా, అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ సంక్షేమ పథకాలు జగన్ ప్రభుత్వం అందించిందని సజ్జల తెలియచేసారు.ప్రతి గ్రామంలోనూ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, ఆస్పత్రులు ఇలా అన్నీ అందుబాటులోకి తెచ్చారు. అన్నీ కళ్ళదుట కనిపిస్తున్నాయని తెలిపారు. టిడిపి హయాంలోలాగా జన్మభూమి కమిటిల వేధింవులు లేవు అని సజ్జల రామ్కృాఎష్ణారెడ్డి తెలిపారు. వైయ్స్ జగన్ పాలనలోనే ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభిస్తున్నాయని అన్నారు. ఎన్నికలు రానున్న తరణంలో మారీచ శక్తులు కలిసి వస్తున్నాయి. ప్రజలకు చంద్రబాబు చేసింది మోసమే. ఇంటికి వెళ్లి మరీ పవన్ కళ్యాణ్ ను బలవంతంగా తీసుకుని వచ్చారు. వైయ్స్ జగన్ ను గద్దె దించటం పవన్ కళ్యాణ్ ఏకైక లక్ష్యం. ప్రజల కళ్లకు గంతలు కట్టాలని చూస్తున్నారు.. అందరూ అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు, ప్రజలకు ఆయన పిలువు ఇచ్చారు.

## అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలం




వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : అంగన్వాడీ కార్యకర్తలు,సహాయకుల డిమాండ్లను పరిష్క రించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని బాలింతలు,గర్భిణీలకు ఇక ఏమాత్రము ఇబ్బంది కలిగించకుండా వెంటనే నిరసనను విరమించి విధుల్లో చేరాలని రాష్ట్ర స్త్రీ,శిశు, వికలాంగులు మరియు వయో వృాఎద్దుల సంక్షేమశాఖ మంత్రి కె.వి.ఉష్రశీ చరణ్ పిలువు నిచ్చారు. గురువారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్ లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానంలో వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అన్నింటిని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నెరవేర్చడం జరిగిందన్నారు. అదే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు,సహాయకుల డిమాండ్లను సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారని,ఇప్పటికే ప్రభుత్వం పలు ఉత్తర్వులను జారీ చేసిందని తెలిపారు. వస్తుతం ఉన్న 60 ఏళ్ల గరిష్ట వయో పరిమితిని 62 ఏళ్లకు పెంచడం జరిగిందన్నారు. సేవా ప్రయోజనంగా కార్యకర్తలకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.50 వేలను రూ.1.00 లక్షకు, సహాయకులకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.20 వేలను రూ.40 వేలకు పెంవు చేయడం జరిగిందని మంత్రి ఉష్రశీ చరణ్ పేర్కొన్నారు. అంగన్వాడీ సహాయకులను కార్యకర్తలుగా నియమించేందుకు ప్రస్తుతం ఉన్న గరిష్ట వయస్సు 45 ఏళ్లను 50 ఏళ్లకు పెంవుచేయడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రాజక్టు / సెక్టర్ సమావేశాలకు హాజయ్యే అంగన్నాడీ కార్యకర్తలకు, సహాయకులకు టిఎ/డిఎ క్లైమ్ చేసుకునే అవకాశం కూడా కల్పించడం జరిగిందని అందుకు అవసరమైన అన్ని రకాల ప్రభుత్వ ఉత్తర్వులను ఇప్పటికే జారీ చేసినట్లు ఆమె తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అంగన్వాడీలకు గ్రాట్యుయిటీ చెల్లించే అంశంపై కేంద్రానికి లేఖ వ్రాయడం జరిగిందని,కేంద్ర నుండి సమాధానం రాగానే ఈ విషయాన్ని కూడా పరిశీలిస్తామని ఆమె తెలిపారు. అంగన్వాడీల గౌర వేతనం పెంచుతామని వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీని పురస్కరించకుని 2018లో తెలంగాణాలో ఇస్తున్న రూ.10,500/- ల కంటే అదనంగా రూ.11,500/- లను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి చెల్లించడం జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు గౌరవ వేతనం చెల్లించడంలో దేశంలో 6 వ స్థానంలోనూ,సహాయకుల విషయంలో 4వ స్థానంలో మన రాష్ట్రం ఉన్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం అంగన్వాడీల గౌరవ వేతనం పెంచేందుకు ఇది సరైన సమయం కాదని ఆమె స్పష్టం చేశారు. అదే విధంగా రాష్ట్రంలో గ్రామీణ/గిరిజన ప్రాంతాలలో ఉన్న 16,575,పట్టణ సముదాయాల్లోగల 6,705 అంగన్ వాడీ కేంద్రాల అద్దె భవనాలకు నవంబరు వరకు గల అద్దె బకాయిలు రూ.66.54 కోట్లను చెల్లించడం జరిగిందని మంత్రి ఉష్రశీ చరణ్ వెల్లడించారు. అలాగే అంగన్వాడీ భవనాల నిర్వహణకు రూ.6.36 కోట్లు,పరిపాలనా పరమైన ఖర్చులకు రూ.7.81 కోట్లు వెచ్చించడం జరిగిందని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు,సహాయకులు ప్రతి ఒక్కరికీ యూని ఫారమ్ కింద ఆరు చీరలు అందించేందుకు 16కోట్ల రూ.లను,వారి విధి నిర్వహణ సులభత రంగా సాగేందుకు వీలుగా 85 కోట్ల రూ.లతో మొబైల్ ఫోన్లను కూడా సమకూర్చడం జరిగిందని అన్నారు. అంగన్వాడీల ద్వారా నాణ్యమైన సరుకులను పంపిణీ చేసే అంశాన్ని పర్య వేక్షించేందుకు దాదావు 500 మంది సూపర్వైజర్లను కూడా ఈ ప్రభుత్వం నియమించినట్లు మంత్రి తెలిపారు. అర్హతను బట్టి అంగన్వాడీ లకు సంక్షేమ పథకాలను కూడా అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. పలువురు విలేఖరులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇస్తూ అంగన్వాడీ కేంద్రాల తాళాలను ఎవరూ పగుల కొట్టలేదని, బాలింతలకు, గర్భిణీలకు ఎటువంటి ఇబ్బం దులు కలుగకుండా ఉండేం దుకై ఆయా జిల్లా కలెక్టర్లు కేంద్రా లను నడిపెలా చర్యలు తీసుకున్నారని ఆమె తెలిపారు. రాష్ట్రంలో అంగ న్వాడీల పని తీరు అత్యుత్తమముగా ఉండ దని నీతి ఆయోగ్ కూడా ప్రశం సించిన విషయాన్ని మంత్రి ఉష్రశీ చరణ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# రైతు ఆత్మహత్యలు కావు... జగన్ సర్కారు హత్యలు

● పంట నష్టపోయి, ప్రభుత్వం ఆదుకోక దుగ్గిరాలలో మరో రైతు కిశోర్ బాబు ఆత్మహత్య ● రాష్ట్రంలో అన్నదాతల దారుణ పరిస్థితులపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆందోళన



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం వీర్లపాలెంలో కిశోర్ బాబు అనే రైతు ఆత్మహత్యకి పాల్పడటం రాష్ట్రంలో రైతన్నల దుస్థితికి అద్దం పడుతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తుపాను వల్ల ఐదెకరాల మినుము పంట నష్టపోయి, చేసిన అప్పులు తీర్చే మార్గంలేక కిశోర్ బాబు బలవన్మ రణానికి పాల్పడిన సంఘటనతో తీవ్ర విషాదంలో మునిగిపోయానని లోకేష్ విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పదిరోజుల క్రితం దుగ్గిరాలకి చెందిన రైతు తుల్లిమిల్లి బసవ వున్నయ్య ఆత్మహత్య తనని తీవ్రంగా కలిచి వేసిందన్నారు.

కరువుతో కొంత, తుఫానుతో పూర్తిగా నష్టపోయినా, జగన్ సర్కారు ఆదుకోక పోవడం వల్లే అన్నదాతల ఆత్మహత్యలు జరుగు తున్నాయని, ఇవి జగన్ సర్కారు చేసిన హత్యలు అని లోకేష్ ఆరోపించారు.

కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే మన రాష్ట్రం రెండో స్థానం, రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానంలో ఉండటం వైసీపీ ప్రభుత్వం రైతన్నల పట్ల అవ లంబిస్తున్న నిర్లక్ష్యవైఖరికి నిదర్శనమన్నారు.

రైతులెవరూ అధైర్యపడి ఆత్మహత్యలు చేసుకోవద్దని, మూడునెలల్లో ప్రజాప్రభుత్వం వచ్చి ఆదుకుం టుందని భరోసా ఇచ్చారు. ఆత్మహత్యకి పాల్పడిన తుల్లిమిల్లి బసవ వున్నయ్య కుటుంబానికి టిడిపి సాయం చేసిందని, కిశోర్ బాబు కుటుంబానికీ అండగా ఉంటామని పేర్కొన్నారు.

# ఏకాకిగా మారుతున్న ఇజ్రాయిల్



● చితికి పోతున్న ఇజ్రాయిల్, గాజా స్ట్రిప్ ఆర్థిక పరిస్థితులు ● ఇప్పటికే భారీ నష్టాలను మూటగట్టుకున్న సైన్యం ● రోజుకు సగటున ప్రాణాలను కోల్పోతున్న 10 మంది సైనికులు ● ఇజ్రాయిల్ పక్షాన 1,416కు పైగా మరణించినట్టు ప్రకటన ● ఏదైనా హమాస్ ని మట్టు పెట్టడమే అంతిమ లక్ష్యమన్న ఇజ్రెయిల్

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

07 అక్టోబర్ 2023న ఇజ్రాయిల్ పౌరసమాజంపై విచక్షణారహితంగా, ఆకస్మికంగా ప్రారంభమైన హమాస్ దాడితో మొదలైన యుద్ధం తీవ్రరూపం దాల్చడంతో గత రెండున్నర నెలలుగా అపార ప్రాణ ఆస్తి నష్టాలను నమోదు చేస్తున్నది. ఆకస్మిక దాడి నుంచి తేరుకొన్న ఇజ్రాయిల్ 09 అక్టోబర్న ప్రతి దాడులు తీవ్రతరం చేయడం, 13 అక్టోబర్న గాజా సిటీతో సహా ఉత్తర గాజా ప్రాంతాల్లో ఇజ్రాయిల్ సైన్యం కవాతులు చేయడం, 27 అక్టోబర్న గాజా నగరాన్ని ఆక్రమించడం, 02 నవంబర్న గాజాను ఆక్రమించడం, 24 - 30 నవంబర్ల మధ్య నాలుగు రోజులపాటు కాల్పుల విరమణ ఒప్పందం పాటించడం, తిరిగి యుద్ధ వాతావరణం కొనసాగడం చూస్తున్నాం. ఇప్పటి వరకు 20,000లకు పైగా పాలస్తీనియన్లు, అందులో 8,000నకు పైగా పిల్లలు ప్రాణాలు కోల్పోగా 52,586 మంది గాయపడడం, 8,000లకు పైగా కనిపించకుండా పోవడం చూస్తున్నాం. ఇజ్రాయిల్ పక్షాన 1,416కు పైగా మరణించడం, 8,800న మంది గాయపడడం, 250 మంది బందీలుగా హమాస్ చేతుల్లో చిక్కడం, 07 మంది కనిపించకుండా పోవడం లాంటి వివరాలను చూస్తున్నాం.

గాజా నగరాన్ని ఆక్రమించిన ఇజ్రాయిలీ సైన్యం తొలగిపోనంత వరకు ఈ పోరాటం కొనసాగుతుందని హమాస్ పేర్కొనడంతో యుద్ధ మేఘాలు ఇప్పట్లో సమసిపోయేలా కనిపించడం లేదు. రోజురోజుకు ఇజ్రాయిలీ సైన్యం భారీ నష్టాలను మూటగట్టుకుంటున్నది. గత వారం ఒక్క రోజులోనే 10 మంది ఇజ్రాయిలీ సైనికులు ప్రాణాలను కోల్పోవడాన్ని చూస్తే అక్కడి ప్రస్తుత భీకర పరిస్థితులకు అద్దం పడుతున్నది. హమాస్ సమూహాన్ని మట్టు పెట్టడమే తమ అంతిమ లక్ష్యమని (అసాధ్యంగా కనిపిస్తున్నప్పటికీ) ఇజ్రాయిల్ కాలుదువ్వుతున్నది. పాలస్తీనియన్ అథారిటీ పాలన కొనసాగాలనే ఇజ్రాయిల్ వాదనకు పాలస్తీనియన్లు, హమాస్ అంగీకరించడం లేదు. క్రమంగా హమాస్కు పాలస్తీనియన్ల సపోర్ట్ పెరుగుతోంది. అదే క్రమంలో ఇజ్రాయిల్ వాదనలు బలహీన పడడం, అంతర్జాతీయంగా అమెరికా మినహా ఇతర దేశాలు యుద్ధ విరమణను సమర్థించడంతో ఇజ్రాయిల్-అమెరికా ద్వయం దిక్కుతోచని పరిస్థితులకు చేరుతున్నాయి. ఇటీవల నిర్వహించిన ఐరాస సర్వసభ్య సమావేశంలో 153 దేశాలు కాల్పుల విరమణకు ఓటు వేయగా కేవలం 10 దేశాలు మాత్రమే ఇజ్రాయిల్ పక్షాన నిలిచాయి. ఇజ్రాయిల్, అమెరికాలు క్రమంగా ఏకాకులుగా మిగిలి పోతున్నారు.

యుద్ధానికి కాలుదువ్వుతున్న ఇజ్రాయిల్, హమాస్లు దేశ ఆర్థిక పరిస్థితులు క్రమంగా బలహీన పడుతున్నాయి. ఇజ్రాయిల్ దాడులతో 1.3 మిలియన్ల పాలస్తీనియన్లు ఇండ్లను కోల్పోయి నిరాశ్రయులు అయ్యారు. ఈ పోరులో సామాన్య పౌరసమాజం ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని అమానవీయ బతుకులు ఈడ్చుతున్నట్లు సమాచారం వస్తున్నది. ఇజ్రాయిల్ వెనుక అమెరికా, పాలస్తీనాకు వెనుక ఇరాన్-ఇరాక్లు భీకరపోరు కొనసాగడానికి ఆజ్యం పోస్తున్నారు. ఉగ్రవాద సంస్థగా హమాస్ సమూహంతో యుద్ధ విరమణ చర్చలు జరిగే అవకాశం కనిపించడంతో లేదు. ఇజ్రాయిలీ పౌరులు హమాస్ బందీలుగా ఉండడంతో వారి విడుదలకు ఇజ్రాయిల్ పట్టుబడుతోంది. హమాస్ నాయకత్వం మారిపోయి హమాస్ 2.0 చేతుల్లోకి మారితే యుద్ధ తీవ్రత మరింత పెరగవచ్చని కూడా వాదనలు వింటున్నాం. ప్రస్తుతం హమాస్ను మట్టుపెట్టడంలో ఇజ్రాయిల్ సఫలం అయినప్పటికీ ఇది తాత్కాలిక గెలుపు అవుతుందని ఇజ్రాయిల్ తెలుసుకోవాలి. గాజా నగరంలో ఇజ్రాయిలీ బలగాలు తిష్ట వేయడం కొనసాగితే వారి సైనికులు గాయపడడం లేదా ప్రాణాలను కోల్పోవడం కొనసాగవచ్చని తెలుసుకోవాలి. ఇప్పటి వరకు ఇజ్రాయిల్ వెంట ఉన్న అరబ్ దేశాలు (గాజా నగరాన్ని ఆక్రమించడం ఇష్టపడని కారణంగా) క్రమంగా దూరం జరగడం కూడా గమనిస్తున్నాం.

ఇజ్రాయిల్ ఏకపక్షంగా కాల్పుల విరమణకు అంగీకరిస్తే అది హమాస్కు ప్రత్యక్ష విజయంగా మారుతుందనే వాదన కూడా ఇజ్రాయిల్ను కలిచి వేస్తున్నది. ప్రస్తుతం ఇజ్రాయిల్ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారింది. యుద్ధం కొనసాగిస్తే సైనికుల ప్రాణాలు కోల్పోవడం, గాయాల పాలుకావడం పెరుగుతుందని ఇజ్రాయిల్కు తెలుసు. ఒకవేళ ఏకపక్షంగా కాల్పుల విరమణను అంగీకరిస్తే హమాస్ పరోక్ష గెలుపు అవుతుందని మదన పడడం చూస్తున్నాం. ఇజ్రాయిల్ దాడులతో పాలస్తీనీయన్లు ఎదురు తిరగడం, ఇతర తీవ్రవాద సమూహాలు బలపడి పోరాటం కొనసాగించడం కూడా జరగవచ్చనే విషయం ఇజ్రాయిల్కు మింగుడు పడడం లేదు. గాజాలో తిష్ట వేసిన ఇజ్రాయిల్ తొలగనంత వరకు అక్కడి ప్రజలకు స్వేచ్ఛ దొరకదని, ఆర్థిక పరిస్థితులు కుదుట పడవని అర్థం అవుతున్నది. దౌత్యపరమైన యుద్ధ విరమణ చర్చలు జరగడం కూడా సానుకూలంగా జరిగే పరిస్థితులు కనిపించకపోవడంతో సంకట పరిస్థితుల్లోకి నేటి యుద్ధం చేరడం విచారకరం. ఇజ్రాయిల్ పోరు కొనసాగితే వ్యతిరేక ఉగ్రవాద గ్రూపులు బలపడి దాడులు తీవ్రతరం చేయడం జరగవచ్చనే భయం కూడా ఇజ్రాయిల్ను వెంటాడుతున్నది.

నేడు ఇజ్రాయిల్ గెలిచినా అది తాత్కాలిక ఉపశమనమే అని, హమాస్ ఓడినా అది మరో భయంకర ఉగ్ర సంస్థ ఉద్భవించడానికి ఊతం ఇస్తుందని తెలుసుకోవాలి. ఈ విషమ పరిస్థితుల్లో తటస్థ దేశాలు, ఐరాస లాంటి సంస్థలు చొరవ తీసుకొని సత్వరమే కాల్పుల విరమణకు తలుపులు తీయడం, సానుకూల వాతావరణంలో శాంతియుత చర్చలు జరగడం తక్షణమే జరగాలి. యుద్ధాలు గాయాలను మిగిల్చి, అనేకుల ప్రాణాలను మింగుతుందని తెలుసుకొని గెలుపోటములను పక్కనబెట్టి మానవత్వాన్ని గెలిపించడానికి పూనుకోవాలి. ఇజ్రాయిల్ బేషరతుగా వెంటనే కాల్పుల విరమణకు అంగీకరించి మరో మారణహోమానికి చరమ గీతం పాడాలని కోరుకుందాం.

# అడుగు ముందుకు పడని వర్శిటీల నియామకాలు

తెలంగాణలో కష్టాల వరి కుప్పల పోరు ఒక వైపు, దిగుబడులు పలుచబడి అప్పుల కుప్పలు మరో వైపు. అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్నట్లుందా అన్నదాత దుస్థితి. పంటల దిగుబడి కష్టాలతో పాటు అమ్మకాలకు కుప్పల వద్ద పడిగాపుల తిప్పలు తప్పడం లేదు. ఏకాకి అయినాడు అన్నదాత. రైతే రాజు, కర్షకుడే దేశానికి వెన్నెముక అన్న మాటలు నీటి మీద రాతలైనాయి. హలధారి ముంగిట హాలాహలమే పరిష్కారంగా తోస్తున్నది. కర్షకుడంటే అప్పుల చిరునామా, అందరికీ సుల భంగా దొరికిన అమాయకజీవి అని నిర్వచించవలసి వస్తున్నది. పురుగు మందులను ఆశ్రయించే దుస్థితి రాజ్యమేలుతున్నది. అతివృష్టి, అనావృష్టి విపత్తులే అతని నిత్య శత్రువులు అవుతున్నాయి. అన్నం పెట్టే వాడికే సున్నం పెట్టే రోజులు చూస్తున్నాం. సమస్యల సంసారంలో చెమటలే పెట్టుబడుల ధారలు అవుతున్నాయి. ఆకలిని దిగమింగి, లోక ఆకలిని తీర్చ గల దైవ స్వరూపులుగా బక్కచిక్కిన రైతులు నిలబడుతున్నారు. మానవాళి కంచంలో రుచులు వడ్డించే రైతులే గ్రామదేవత సమానులు అవుతున్నారు. కర్షకులు మట్టిని నమ్మే గట్టి మనుషులు. నీతి నియమాలనే కవచాలుగా ధరిస్తున్న అమా యక జీవులు. దేశాభివృద్ధిని నిర్ణయించే నిరక్షరాస్య హలధారి శ్రమను నమ్మిన కర్షకుడు. విత్తనాల కొరతలు, నకిలీ విత్తనాల మొలకలు, ఎరువులకు క్యూ కట్టడాలు, చుక్కల్లో నకిలీ పురు గు మందుల ధరలు, పెట్టుబడి దాటని ఆదాయాలు, అప్పులతో సంసారాలు, వర్షాభావాలు, కరువు కాటకాలు, మధ్యవర్తుల అక్రమాలు, వరదల్లో కొట్టుకుపోయే ఆశల పంటలు, మార్కెట్ మాయాజాలాలు, మార్కెటింగ్ సౌకర్యాల లేములు, కాగితా లకు మాత్రమే పరిమితమైన మద్దతు ధరల అకాలాలు, అడు గంటిన కలల సంసారాలు లాంటి అనంత కష్టాలతోనే చిక్కి శల్యమవుతున్నారు కర్షక లోకం. రైతంటే అనాథ మాత్రమే కాదు అతని పక్షాన నిలబడే నాథుడే కరువు అయిన అకాలాలు నడుస్తున్నాయి.

గత 10,000 ఏండ్లుగా అత్యంత పురాతన వృత్తిగా వ్యవసా యమే ప్రధాన జీవనోపాధిగా ఎదిగిన నాగరిక నవ నర సమాజ మిది. దాదాపు 80 శాతానికి పైగా గ్రామీణ భారతం వ్యవసా య రంగం పునాదిగానే నడుస్తున్నది. దేశ జిడిపీలో 15 శాతం వ్యవసాయ రంగమే సహకరిస్తున్నది. రైతుల ప్రాధాన్యతను, పరిరక్షణను మరిచిన సమాజం జీవచ్ఛవం అవుతుందని గమ నించిన ప్రభుత్వాలు వ్యవసాయం పట్ల యువతకు, సాధారణ పట్టణ ప్రజలకు అవగాహన పరిచే క్రమంలో భాగంగా మాజీ ప్రధాని చౌదరీ చరణ్సింగ్ జన్మదినం రోజున ప్రతి ఏట 23 డిసెంబర్న జాతీయ కర్షక దినోత్సవం లేదా కిసాన్ దివస్ను నిర్వహిస్తున్నది. ప్రపంచ దేశాల్లో 3వ అతి పెద్ద వ్యవసాయ ఉత్పత్తులను అందిస్తున్న దేశంగా భారత్ నిలుస్తున్నది. వ్యవసాయ ఉత్పత్తుల్లో ఇండియాతో పాటు అమెరికా, చైనా, బ్రెజిల్, రష్యాలు ముందు వరుసలో ఉన్నాయి. భారతంలో పంజాబ్, హర్యానా, యంపీ, యూపీ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లాంటి రాష్ట్రాల వ్యవసాయ ఉత్పత్తులకు మంచి పేరుంది.

23 డిసెంబర్ 1902న హపూర్ జిల్లా యూపీలో రైతు కుటుంబంలో జన్మించిన చౌదరి చరణ్ సింగ్, చిన్నతనం నుంచే మోహన్దాస్ గాంధీతో ప్రేరణతో స్వాతంత్ర్య పోరాటంలో పాలొని జైలు పాలు కూడా అయ్యారు. 1937లో యంయల్ఏగా ఎంపికై రైతు పక్షపాతిగా పలు సమస్యలకు పరిష్కారం చూపారు. యూపీ రెవెన్యూ శాఖ మంత్రిగా భూసంస్కరణల చట్టం తీసుకు వచ్చారు. 1970లో యూపీ ముఖ్యమంత్రిగా, 1977-78 కేంద్ర హోం శాఖ మంత్రిగా, 1979లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగా, 1979లోనే 3వ ఉప ప్రధాన మంత్రిగా సేవలు అందించిన చరణ్ సింగ్ దేశ 5వ ప్రధాన మంత్రిగా 1979-80 మధ్య అమూల్య రైతు చట్టాలను తీసుకువచ్చారు. రైతు నాయకుడిగా ప్రజాధరణ పొందిన చరణ్ సింగ్ 29 మే 1987న తుది శ్వాస విడిచి, కిసాన్ ఘాట్లో శాశ్వత నిద్రలోకి జారుకున్నారు.రైతు ఇల్లు సుభిక్షంగా ఉన్న దేశమే సౌభాగ్యాల కోవెలని భావించాలి. మానవ నాగరికత వికాస ఏకైక మాధ్యమం వ్యవసాయ రంగమే. వ్యవసాయంతో అనేక అనుబంధ రంగాలు ఆధారపడి ఉన్నాయి. పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, హార్టికల్చర్, పశు సంవర్ధక శాఖ (ఆనిమల్ హస్బెండ్రీ), సామాజిక అటవీశాఖ, నేల పరిరక్షణ, నీటి వనరుల కల్పన, మత్స్య పరిశ్రమ, పశు సంపద, పుడ్ ప్రాసెసింగ్, బ్రెవరేజెస్, వస్త్ర పరిశ్రమ, లెదర్ ఉత్పత్తులు, ఎరువులు/పురుగు మందుల పరిశ్రమలు లాంటి అనేక రంగాలు వ్యవసాయ అనుబంధ రంగాలుగా గుర్తింపు పొందాయి. ఊరికి ఊపిరులూదేది నాగలి. బతుకు బండి చక్రాలు కర్షకులే. వ్యవసాయమే ఓ పవిత్ర వృత్తి. మట్టిని మాణిక్యంగా మార్చగల నేర్పరి రైతే. పంట చేనుతో మాట్లాడడం తెలిసిన అపర మేధావి కర్షకుడు. చేనుకు పట్టిన చీడపై యుద్ధం చేయగల సాహస వైద్యుడు. మట్టి వాసన, మొలక చిగుర్ల చిరునవ్వులు, పాల కంకి పరువాలు, పండులో రుచి రసాలు నింపిన శ్రమజీవి, పంట దిగుబడిని అంచనా వేయగల నిరక్షరాస్య శాస్త్రజ్ఞుడు కర్షకుడు మాత్రమే. రైతులకు సమస్త సౌకర్యాలను అందించి, వ్యవసాయం దండగ కాదు, పండగని అని నినదించాలి సమస్త మానవ సమాజం. కర్షకుడి కృషికి చేయాలి పట్టాభిషేకాలు. రైతే రాజని పెట్టాలి కోటి దండాలు.

**జై జవాన్ ; జై కిసాన్ ; జై విద్వాన్ ; జై అనుసంధాన్.**

# దిద్దుబాటుకోసం జగన్‌మోహన్ రెడ్డి ప్రయత్నాలు

● పార్టీని మరింత గందరగోళంలోకి నెడుతున్న చర్యలు ● దూరమవుతున్న ద్వితీయ శ్రేణి నాయకత్వం ● వ్యతిరేకతకు కారణాలను గుర్తించడానికి సిద్ధంగా లేరా ? ● అసంతృప్తి అంతా ఎమ్మెల్యేల మీదనే ఉందని చెప్పాలనుకుంటున్నారా ? ● జగన్ నిర్ణయాన్ని స్వాగతించని నేతల పక్కచూపులు

బి.వి.రమణ
9440740015



అసంతృప్తి ఒక దావానలం లాంటిది. అది ఉన్న చోట కారుచిచ్చు రాజేస్తుంది. మొత్తానికి మొత్తం దహిస్తుంది. ఆదిలోనే దాన్ని కనిపెట్టి పనిపట్టాలి. కానీ అది ఎవుడూ జరగదు, అది బయటకు వచ్చేటప్పటికే జ్వాల అలా ఎగిసిపడుతూంటుంది. సహజంగా అధికార పార్టీలోనే అసంతృప్తి ఉంటుంది. అధికార పార్టీతో జత కట్టి అది సావాసం చేస్తూంటుంది. అందుకే ఎక్కడ పవర్ ఉన్న ఆ వెలుగులో మరింతగా జ్వలిస్తూ ఉంటుంది. ఇవుడు ఏపీలో అధికార పార్టీ వైసీపీలోనూ అసంతృప్తి కనిపిస్తోంది. మూడేళ్ళ పాలన ముగిసింది. మరో రెండేళ్ళ పాలన ఉంది. అయితే ఇవుడు నేతలకు ఒక విషయం అర్థం అయింది. తాము ఉన్న సమయం కంటే ఉండబోయే సమయం తక్కువ అని. అంతే కాదు, తాము ఎన్నాళ్ళు ఉన్నా ఇక ఒరిగేది తమకు మిగిలేది ఏదీ లేదని, దాంతో ముందు చూపున్న వారు, తమకు అవకాశాలు వెతుక్కోగలవారు జాగ్రత్తగా సర్దుకుంటున్నారు. ఏపీలో అధికార పార్టీ అధినేత జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు హాట్ టాపిక్ అవుతున్నాయి. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరగడానికి కారణం ఎమ్మెల్యేలే అన్నట్లుగా వైసీపీ అధినేత వ్యవహరిస్తున్నారు. వారిని మార్చేస్తే తన గెలువు సులువు అనుకుంటున్నారు. కానీ జగన్ రాజకీయ వ్యూహాలు .. గత నాలుగున్నరేళ్లుగా ఏపీలో ఉన్న పరిస్థితుల్ని చూస్తే.. అసలు ఎమ్మెల్యేలు, మంత్రులు నిమిత్తమాత్రులుగానే ఉన్నారని.. అసలు వ్యతిరేకత ఉంటే గింటే ప్రభుత్వంపైనే ఉంటుందంటు న్నారు. ఈ విషయం తెలిసి కూడా జగన్ ఎమ్మెల్యేలతో ఆటాడుకుంటున్నారా ? లేకపోతే అంతా ఎమ్మెల్యేల వల్లే తప్పు జరిగిందని చెప్పాలనుకుంటున్నారా ? అనేది అనేక మందిని ఆశ్చర్య పరుస్తోంది.

ఆంధ్రప్రదేశ్లో వైఎస్ జగన్మోహన్రెడ్డి చాలావేగంగా బలహీనపడుతున్నారన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. దీనికి తగ్గట్లుగానే దిద్దుబాటు కోసమని ఆయన తీసుకుంటున్న చర్యలు పరిస్థితిని సరిదిద్దకపోగా ఆ పార్టీని మరింత గందరగోళంలోకి నెడుతున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. తన పార్టీ ఇంత వేగంగా ప్రజల మద్దతు కోల్పోవడానికి అసలు కారణాలు ఏమిటో గుర్తించకుండా ఎమ్మెల్యేలను బలిచేసేందుకు సిద్ధమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేలను తప్పిస్తే తాను ఘనవిజయం సాధిస్తానని భావిస్తున్నారు. కొన్ని చోట్ల అప్పుడే ప్రత్యామ్నాయ అభ్యర్థులను ప్రకటించారు. ఇంకా చాలాచోట్ల ఇలా చేయబోతున్నట్టు సంకేతాలు ఇస్తున్నారు. దీని వల్ల వైసీపీలో గందరగోళం ఏర్పడింది.

నాయకుడికి, ప్రజలకు మధ్య చాలా రాజకీయ యంత్రాంగం ఉంటుంది. గ్రామస్థాయి నాయకులు, సర్పంచులు, మండలాధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎమ్మెల్యేలు- ఇలా రాష్ట్రమంతా విస్తరించి ఉన్న ద్వితీయశ్రేణి నాయకత్వ వ్యవస్థను జగన్ పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. వారికి ప్రభుత్వంలో ఎటువంటి పనీ, పాత్రా లేకుండా చేశారు. వారంతా జగన్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారు. ద్వితీయశ్రేణి నాయకత్వం దూరమైతే గ్రామాల్లో, కిందిస్థాయిలో చేసే నష్టం మామూలుగా ఉండదు. ఈసారి జగన్ను ఓడించబోయేది చంద్రబాబు-పవన్ కల్యాణ్ కాదు, ఈ ద్వితీయశ్రేణి రాజకీయ నాయకత్వమేనని కొంత మంది రాజకీయ విశ్లేషకులు చెబుతూ వస్తున్నరు. వీరు చంద్రబాబు-పవన్ కల్యాణ్లతో చేరిపోయి నష్టం కలిగించవచ్చు లేక పార్టీలో ఉండే జగన్ ప్రయత్నాలకు గండికొట్టవచ్చు. ఇది ద్వితీయ శ్రేణి నాయకత్వం పరిస్థితి అంటున్నారు. ఈ సమస్యను జగన్ గుర్తించడం లేదన్న వాదన గట్టిగా వినిపిస్తోంది.

జగన్ గెలవాలని గత ఎన్నికల్లో ఎంతెంతో ఆధారపడిన వర్గాలలో ఇప్పుడు ఎంత మంది ఆయనతో ఉన్నారు? ప్రభుత్వోద్యోగులు లేరు. జగన్ మీటలు నొక్కుడు చూసి మధ్యతరగతి, మేధావి వర్గాలు విస్మయానికి లోనవుతున్నాయి. ఈ రాష్ట్రాన్ని ఏ తీరానికి తీసుకెళతారోననే ఆందోళనతో మండిపడుతున్నాయి. సామాజిక వర్గాలు కూడా ముందటిమాదిరిగా ఏకపక్షంగా లేవు. జగన్ను నెత్తికెత్తుకున్న రెడ్డి సామాజిక వర్గం కూడా ఇప్పుడు జగన్తో సంతృప్తిగా లేదు. రెడ్డి సామాజికవర్గానికి ప్రభుత్వంలో, పదవుల్లో పెద్ద పీట వేసినా రెడ్డి సామాజిక వర్గంలో చాలా మంది జగన్ పనితీరు చూసి దూరమయ్యారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారడం, కొందరు రాజీనామా చేయడం ఇందుకు సూచనలని చెప్పుకోవచ్చు. కాపు సామాజిక వర్గంలో విభజన వచ్చింది. పవన్ కల్యాణ్ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ ముఖ్యమంత్రి చేస్తున్న విమర్శలు కాపు సామాజికవర్గంలో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి. ఇక బీసీ మంత్రం కూడా పనిచేయడం లేదు. అయితే ఇలాంటి సమస్యలన్నింటికీ ఎమ్మెల్యేలే కారణమని వారిని మార్చడం ద్వారా అంతా సెట్ అవుతుందని జగన్ అనుకోవడం మాత్రం రాజకీయ వర్గాలను సైతం ఆశ్చర్య పరుస్తోంది.

పాలనతో జగన్ మోహన్ రెడ్డిది ప్రత్యేక శైలి పనిచేసే సచివాలయం లేదు. మంత్రి మండలి లేదు. ఆయన ఎవరినీ కలవరు. ఎవరికీ అపాయింటు మెంట్లు ఉండవు. ముఖ్యమంత్రికి, ప్రజలకు మధ్య సజీవ వారధిగా ఉండాల్సిన నాయకత్వం పూర్తిగా సంబంధాలు కోల్పోయి ఉంటుంది. ఇలాంటి తప్పుల్ని సరిదిద్దుకోకుండా.. అభ్యర్థులనే జగన్ టార్గెట్ చేయడం .. వారిని మార్చేసి తాను గెలుస్తానని అనుకుంటూ ఉండటం ఆశ్చర్యకరంగా మారింది. ఎమ్మెల్యేలు, మంత్రులు నిమి త్త మాత్రులు అయితే మరి ప్రభుత్వంపై వ్యతిరేకత ఎలా పెరుగుతుంది ?. ఏ టు జడ్ పాలన చేసే వారి వల్లే పెరుగుతుంది. ఈ విషయాన్ని సీఎం జగన్ గుర్తించడం లేదన్న వాదన వైసీపీలోనే వినపిస్తోంది. ఈ జాబితాతో పాటుగా ఇంకా అధికార పార్టీలో టికెట్లు కనుక దక్కకపోతే వారు సైతం జంపింగ్ బాట పడతారు అని అంటున్నారు. అయితే ఇంకా రెండేళ్ళ పాటు అధికారం చేతిలో ఉండడంతో చాలా మంది ఆచీ తూచీ వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైనా ఆనం మాస్టారు ముందుగా పావులు కదిపారు. రానున్న రోజులలో మాత్రం చాలా మంది అటు నుంచి ఇటు జంప్ చేయడం ఖాయమనే అంటున్నారు. టీడీపీ కూడా ఒక వ్యూహం ప్రకారం అధికార పార్టీ నేతలను చేర్చుకుని ఆయా జిల్లాలలో హుషార్ తేవాలని చూస్తోందిట.

# ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నదేశానికి ఏసీ రైల్లు అవసరమా !!

ఎవరికోసం ఈవందేబారత్ ,వందేమాతరం రైళ్ళు ? తింటానికి కూడులేదుగాని మీసాలకు సంపంగి నూనె అట ! అలావుంది మన రైళ్ల వ్యవహారం ! నాలుగేళ్ళనాడు కరోనా పేరుతొ రైళ్లలో వృఎద్దులకు రాయితీ తీసివేసాడు మోడీ తాత . ఎందుకంటె కరోనావలన ప్రభుత్వమీద ఆర్థికభారం పడిందని సినియర్ సిటిజెన్స్ కి చార్జిలో రాయితీ ఎగ్గొట్టింది. అలాగని ఎంపీలకు ఎమ్మెల్యేలకు , అధికారులకు రాయితీలు తీసివెయ్యలేదు .ఏసీ రైళ్లలో వారికి ఉచితప్రయాణాలు. ఈమధ్య వందే బారత్ , వందే మాతరం రైళ్ళు అంటు ఏసీ రైళ్ళు ప్రవేశపెట్టింది ప్రభుత్వం . ఇవి ఎవరికోసం ? అంతేనా ఈరైళ్లకు అడ్డమొస్తున్నాయని కొన్ని రైళ్ళను ఈమద్య తొలగిస్తున్నారు. ఎందుకు రైళ్ళు కాన్సిల్ అవుతున్నాయా అని కనుక్కుంటే వందే భారత్ రైళ్లకు ప్రాముఖ్యత ఇచ్చి , అడ్డమొచ్చినవాటిని రద్దుపరుస్తున్నారట !ఇదేమిటి ? అసలు ఈరైళ్లువెయ్యమని ఎవడు అడిగాడు ? ఆర్థికఇబ్బందుల్లో దేశం ఉంది అనేకదా వృఎద్దులకు రాయితీ తొలగించింది !ఆర్థిక ఇబ్బందుల్లోఉన్న దేశానికి ఏసీ రైళ్ళు అవసరమా ! గతంలో ఉన్న ప్యాసింజర్ రైల్లను తొలగించి వాటిస్థానంలొ ఎక్సప్రెస్ రైళ్లువేసారు. మరి చిన్నచిన్న స్టేషన్ల పరిస్తితి ఎమిటి ? కొన్నిచోట్ల పాసెంజర్ రైళ్ళకి ఎక్సప్రెస్ ఛార్జ్ తీసుకుంటున్నారు .

జేబులుకొట్టటమే ప్రభుత్వ ఉద్దేశ్యం లాగ ఉంది . ఉదహరణకి ఒంగోలు తిరపతి ఎక్సప్రెస్ చార్జి 110 రూపాయాలు . మరి వందే భారత్ లో ఒంగోలు నుండి తిరుపతికి 15 వందలు . ఈరైళ్లలో పోయేది అంతా డబ్బున్నవాళ్ళే .సామాన్యుడు ఈరైళ్లముఖమే చూడడు. కనుక కెంద్రప్రభుత్వం వెంటనే వృఎద్దులకు ఛార్జిలో రాయితీ తిరిగిప్రవేశపెట్టాలి. వందే భారత్ రైళ్ళు వస్తున్నాయని మిగిలిన రైళ్ళను రద్దుచెయ్యటం ఆపాలి. గతంలో మాదిరి పాసెంజర్ రైళ్ళను తిరిగి ప్రవేశపెట్టి రైళ్లమీద ప్రయాణికులకు నమ్మకం కలిగించాలి.

నార్నెవెంకటసుబ్బయ్య, 9290617819

# ఉద్యమాలు మరిచిన కమ్యూనిస్టులు

నిజమే అనిపిస్తుంది, అవును కమ్యూనిస్ట్ లు ఈ మధ్య కాలంలో పోరాటాలు చేస్తున్నారా! అని ఒక పెద్దాయన ఒక అబ్బాయి తో చర్చిస్తున్నాడు, అయితే తెలంగాణ లో కమ్యూనిస్ట్ లు సీపీఐ మరియు సీపీఎం లు చెరో పంథా లో వెళ్తున్నారు, ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో సీపీఐ కాంగ్రెస్ తో పొత్తు కుదుర్చుకుంది, సీపీఎం ఏ పొత్తు లేకుండా ఒంటరిగానే పోరాటం చేసింది, అయిన వాళ్ళకు లభించిన ఓట్లు ఇండిపెండెంట్ అభ్యర్థి కి వచ్చిన అంతా ఓట్లు రాలేక పోయాయి, మరీ ఇంతలా అవడానికి కారణం ఎవరు?

పోరాటాలు లేవు: అయితే ముఖ్యంగా కమ్యూనిస్ట్ లు ఎన్నో పోరాటాలు చేశారు, తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారు, నైజాం నవాబు కు ఎదురు తిరిగి గెరిల్లా పోరాటాలు చేశారు, చరిత్రా అంతా బానే ఉంది, మరీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం లేకుండా వెళ్తుంది, గత చాలా రోజుల నుండి పోరాటాలు మరిచింది, ఎంత సేపు పొత్తులతో వెళ్ళటం వల్ల, ఎవరికి లాభం, ప్రజల్లో పార్టీ నిర్మాణం ఎలా జరుగుతుంది, ఏదో కొద్దో గొప్ప కొన్ని స్థానాల్లో డిపాజిట్లు అయిన దక్కాయి, వచ్చేసరికి అయితే అవి కూడా కష్టమే అనిపిస్తుంది. రోజూ నిత్యావసర ధరలు చుక్కలు చూస్తున్నాయి, వంట నూనెలు, గ్యాస్ ధరలు, రైస్, ఆకాశాన్ని తాకే స్థాయి లో ఉన్నాయి, రాష్ట్రం అంతా బాగున్ననట్టు కమ్యూనిస్ట్ లు నిద్ర పోతున్నారు, కొత్త వారికి సైతం నాయకత్వం ఇవ్వక పోవటం, కూడా కొంత మేర పార్టీ కి నష్టం గా చెప్పవచ్చు.

ఉమ్మడిగా వెళ్ళాలి: అటు సీపీఐ సీపీఎం కలవాలి, సిద్ధాంతం అంతా ఒకటే,ఎప్పుడో 1964 విడిపోయి నేటికీ చెరో దారి ఎంచుకున్నారు, ఇప్పటి వరకూ అధికారం సాధించలేక పోయారు, మరీ ఎందుకీ దూరం, ఇద్దరి ఆశయం ఒక్కటే, మరీ దాని కోసం కలిస్తే నష్టమేమీ ఉండదన్న భావన ఉండాలి, మరీ వేరే బూర్జువా వర్గం తో పొత్తు అంటే కుషిగా వెళ్తున్నారు తప్ప ఆశయం, సిద్దాంతాలు అన్ని ఎక్కడో వేశారు అనిపిస్తుంది. రానున్న రోజుల్లో రెండూ పార్టీలు ఏకం అయ్యి ఒకే పంథా లో వెళ్తే బాగుందొచు అని చెప్పవచ్చు.

బూర్జువ పార్టీ లతో పొత్తు: అయితే కమ్యునిస్ట్ లు ఎందుకు బిన్నంగా అలోచన చేస్తున్నారు, ఏదైనా అంటే మన బలం నిరూపించుకోవడానికి సరైన బలం లేనప్పుడు, ఏదో ఒక పార్టీ తో పొత్తు అవసరం అని వాపోతున్నారు, మరీ అధికారం దిశగా ఎప్పుడు వెళ్తారు, ఇలా అయితే చాలా కష్టమే అనిపిస్తుంది, పొత్తు లతో కొన్ని సిట్లు వస్తాయి ఎమో కాని ప్రజల్లో మాత్రం విశ్వాసం నమ్మకం పోతుంది అనీ చెప్పవచ్చు,కాబట్టి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైతం రెండు పార్టీ లు కలిసి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కోరుకుందాం, కమ్యునిస్ట్ లా పోరాటాల చరిత్ర మళ్లీ ప్రజల్లోకి వెళ్ళాలి, పూర్వ వైభవం తేవాలి...!

కిరణ్ ఫిషర్, 93366793

# ఉపాధ్యాయులకు 'తొలిమెట్టు', 'ఉన్నతి', లక్ష్యలతో మానసిక ఒత్తిడి

ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులకు " తొలిమెట్టు" అని, ఉన్నత పాఠశాలలో 6,7,8,& 9 విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు " ఉన్నతి" అని పదవతరగతి బోధించే ఉపాధ్యాయులకు " లక్ష్య ' కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ( టిఎస్సీ ఆర్టీ ) అమలు చేయాలని ఉత్తర్వులను జారీ చేసింది.ఉపాధ్యాయులకు పిరియడ్ ప్లాన్, లెసన్ (పాఠ్య ప్రణాళిక)ప్లాన్, టీచింగ్ డైరీ, బేస్ లైన్ పరీక్షలు,మెంట్లీ పరీక్షలు, నోట్ బుక్ కలెక్షన్స్ అంటూ డిస్ట్రిక్ట్ టీమ్, స్టేట్ టీం,పిడిపి టీం అంటూప్రతిరోజూ ఉపాధ్యాయులకు భయోందోళనను కలిగిస్తున్నారు. పిరియడ్ ప్లాన్ కోసం కనీసం ఐదు పేజీలు రాయాలి.ఉన్నత తరగతంలను బోధించే ఉపాధ్యాయులకు ప్రతిరోజూ ఐదు తరగతులను తీసుకోవాల్సి వస్తుందని ఐదు తరగతులకు 25 పేజీలు రాయాల్సి వస్తుంది.దానిని సులభతరం చేయాలి.ప్రతి పాఠంకు 15 పిరియడ్ కింద విభజించారు.

తరగ తిలో చెప్పేది,నోట్ బుక్ లో ఉన్నది, బోర్డు మీద రాసేది ఒకటే అయి ఉండాలనే నిబంధనలు ప్రతిరోజూ పాఠశాలలకు రాని ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాల పిల్లు,పేద, దళితుల పిల్లలు చదివే ప్రభుత్వ,, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో దీనిని అమలు చేయడం చాలా ఇబ్బంది కరమైన విషయం.ప్రాథమిక పాఠశాలల్లో ఐదు తరగతులకు ఒకే ఉపాధ్యాయులు ఉంటున్నారు.పేస్ అటెండెన్స్, మిడ్ డే మిల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఓసీ విద్యార్థుల విభజన,ఆ రికార్డులు,ఈ రికార్డులు, స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్లు, వివిధ పాఠ్య ప్రణాళిక కు సంబంధం లేని పనులు అప్పగిస్తూ " తొలి మెట్టు" అంటూ మరో కొత్త ప్రయోగం ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థులకు ఈ విధంగానే బోధించాలని లక్ష్మణ రేఖలు గీయడం ఉపాధ్యాయులకు సెల్ఫ్ అసిస్ మెంట్, విద్యార్థుల వారిగా అసీస్ మెంట్, తరగతి వారిగా అసీస్ మెంట్ అంటూ సమయం మొత్తం వృధా చేస్తూ ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం రావాలి, చదివింది అర్థం చేసుకోవాలి, అర్థం చేసుకున్నది వ్యక్తపరచగలగాలి అంటున్నారని తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలలోని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యా య ఎం.ఎల్.సీ లు, ప్రధాన ఉపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయు లు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ వ్యతిరేకించే తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను పూర్తిగా తొలగించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోరుతున్నారు. తొలిమెట్టు, ఉన్నతి,లక్ష కార్యక్రమాలను రాసిందే రాయడం, చెప్పింది రాయడం, చెప్పాల్సింది రాయడం అనే రాత పనిని తగ్గించే మార్గాలు చూడాలని కోరుతున్నారు. ఉపాధ్యాయులకు తొలి మెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల పేరుతో ఒత్తిడి పెరుగుతుండడంతో బి.పి., షుగర్,ఇతర మానసిక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలైన ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రాథమిక పాఠశాల జీతాలు తీసుకుంటూ శ్రమదోపిడికి, వెట్టిచాకిరికి గురౌతున్నా భాషోపాధ్యాయులకు భాష పండిత వ్యవస్థ రద్దు చేయాలి.317 జీ.వో ద్వారా స్థానికులు, స్థానికేతరులుగా మారి దూర దూర ప్రాంతాల్లో పనిచేస్తున్న వారికి వారి జిల్లాలు కేటాయించాలి. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల చేపట్టాలి.నగదు రహిత ఆరోగ్య కార్డు లను పంపిణీ చేయాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయులను నియమించాలి.ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు, స్వంత భవనాలు ఏర్పాటు చేయాలి.వాచ్ మెన్లను, శుభ్రం చేసే ఆయాలను నియమించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.భాషోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించక గత మూడు దశాబ్దాలుగా ఏ హోదాలో ఉద్యోగంలో చేరుతున్నరో అదే హోదాల్లో పదవీ విరమణ చేస్తున్నారని అంటున్నారు.

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్., , 9290826988

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## గవర్నర్‌ని కలిసిన దేవాదాయ శాఖ ప్రభుత్వ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : బుధవారం విజయవాడలోని రాజ్ భవన్ లో గవర్నర్ ని జ్వాలాపురం శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రాచీన ఆలయ సంస్కృతి పరిరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న కృషికి తమవంతు సహకారాన్ని అందించాలని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ని దేవదాయ శాఖ ప్రభుత్వ సలహాదారులు జ్వాలావురం శ్రీకాంత్ కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరవున వురాతన ఆలయాల వునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను శ్రీకాంత్ గవర్నర్ కి వివరించారు. చారిత్రక ఆలయాలను సంరక్షించడం ద్వారా భావితరాలకు హైందవ ధర్మ సంస్కృతిని అందించే అవకాశం ఉంటుందని, ఈ విషయంలో కేంద్రం నుంచి అందవలసిన నిధుల సహాయంతో పాటూ, వురావస్తు శాఖ అనుమతుల ద్వారా వురాతన ఆలయాలను మరమ్మత్తులు చేసేందుకు గవర్నర్ తమవంతు సహకారం అందించాలని జ్వాలావురం శ్రీకాంత్ విన్నవించారు. ముఖ్యంగా ద్రాక్షారామం, గుడిమల్లం వంటి రాష్ట్రంలోని పలు ఆలయాల వునరుద్ధరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనపై వురావస్తు శాఖ అనుమతులు లభించాల్సి ఉందని, ఈ విషయంలో గవర్నర్ వారి ప్రమేయం ఉంటే త్వరగా ఫలితం ఉంటుందని శ్రీకాంత్ కోరారు.





# అవి కేవలం ఆరోపణలే

● ఏ మతంపైనా, మైనారిటీ వర్గంపైనా వివక్ష లేనే లేదు ● భారత్‌ను సురక్షిత దేశంగా భావిస్తున్న మైనారిటీ వర్గాలూ ఉన్నాయి ● అవి ఇక్కడే స్థిరపడ్డాయి ● భారత్‌లో వివక్షపై ప్రధాని మోడీ స్పందన

న్యూఢిల్లీ : భారత్‌లో కొన్ని వర్గాలపై వివక్ష చూపుతున్నారనే వాదనను ప్రధాని నరేంద్ర మోడీ తోసిపుచ్చారు. ఈ మేరకు ఆంగ్ల పత్రిక 'ఫైనాన్షియల్ టైమ్స్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యలు చేశారు. భారత్‌లోని మైనారిటీ వర్గాలపై వివక్ష గురించి అడిగిన ప్రశ్నకు మోడీ సమాధానం ఇచ్చారు. భారత జనాభాలో అతి తక్కువ శాతం ఉన్న పార్సీ ప్రజల ఆర్థిక ప్రగతిని ఉదహరించారు. అలాగే, కొన్ని మైనారిటీ వర్గాలు తమ జీవనానికి భారత్ సురక్షితమైన దేశంగా భావించి ఇక్కడే స్థిరపడ్డాయన్నారు. భారతీయ సమాజం ఏ మతం, మైనారిటీ వర్గంపై వివక్ష చూపడం లేదని స్పష్టం చేశారు. భారత్‌లో మైనారిటీలను అణచివేస్తున్నారన్న విమర్శలపై కూడా ప్రధాని మోడీ స్పందించారు. 'వివిధ రకాల వేదికలపై విమర్శకులు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడిస్తారు. అటువంటప్పుడు ఆరోపణలకు సమాధానం చెప్పి వాటిని ఖండించే హక్కు కూడా అవతలి పక్షానికి ఉంటుంది' అని ప్రధాని గుర్తు చేశారు. భారత్‌లో ప్రజాస్వామ్యం బలహీనంగా ఉందన్న విమర్శలను ప్రధాని తోసిపుచ్చారు. అటువంటి ఆరోపణలు చేయడం అంటే ప్రజాస్వామ్య విలువలపై పౌరులకు ఉన్న నిబద్ధతను చులకన చేసినట్లే అని మోడీ అన్నారు. అదే విధంగా దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బిజెపి కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. గత దశాబ్ద కాలంలో భారత్ అభివృద్ధి పథంలో సాగిందనే విశ్వాసం ప్రజల్లో నెలకొందని ప్రధాని తెలిపారు.

**ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై వైఖరి**

ఇజ్రాయెల్‌తో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూనే గాజాకు అవసరమైన మానవత సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోడీ తెలిపారు. 'ఇజ్రాయెల్- హమాస్ యుద్ధం కారణంగా గాజాలో నెలకొన్న పరిస్థితులపై రెండు దేశాల నాయకులతో తరచుగా చర్చిస్తూనే ఉన్నాం. ఆ ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు భారత్ తన వంతు కృషి చేసేందుకు సిద్ధంగా ఉంది' అని ప్రధాని మోడీ తెలిపారు. పాలస్తీనా విషయంలో భారత్ వైఖరిలో ఎటువంటి మార్పు ఉండదని ప్రధాని పునరుద్ఘాటించారు.

## అమెరికాలోనే

# హెచ్-1బీ వీసా రెన్యువల్




### దరఖాస్తు తేదీ, అర్హత వివరాలివే

వాషింగ్టన్ : హెచ్-1బీ వీసా రెన్యువల్ విధానాన్ని మరింత సరళీకరించేలా అమెరికా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. విదేశీ వృత్తి నిపుణులు తమ హెచ్-1బీ వీసాలను అమెరికాలోనే రెన్యువల్ చేసుకునేలా ఓ పైలట్ ప్రోగ్రామ్‌కు బైడెన్ సర్కారు ఇటీవల పచ్చ జెండా ఊపింది. ఈ ప్రోగ్రామ్ వచ్చే ఏడాది జనవరి 29 నుంచి ప్రారంభం కానుంది. మొదట 20,000 వీసాల రెన్యువల్‌కు పైలట్ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు. తొలి దశ రెన్యువల్ అవకాశాన్ని కేవలం భారతీయులు, కెనడియన్లకు కల్పిస్తున్నట్లు యూఎస్ ఫెడరల్ రిజిస్ట్రీ తమ నోటీసుల్లో తెలిపింది. మరి ఈ రెన్యువల్ ప్రోగ్రామ్‌కు ఎవరు అర్హులు? ఎలా దరఖాస్తు చేసుకోవాలి? వంటి వివరాలను కూడా ఆ నోటీసుల్లో వెల్లడించింది.

**దరఖాస్తు తేదీలు ఇవే**

ఈ పైలట్ ప్రోగ్రామ్‌లో భాగంగా 2024 జనవరి 29 నుంచి ఏప్రిల్ 1 వరకు హెచ్-1బీ వీసాదారులు తమ వీసాలను అమెరికాలోనే రెన్యువల్ చేసుకోవచ్చు. ప్రతి వారం 4 వేల చొప్పున అప్లికేషన్ స్లాట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇందులో 2 వేలు భారతీయులకు కేటాయించనున్నారు. జనవరి 29, ఫిబ్రవరి 5, ఫిబ్రవరి 12, ఫిబ్రవరి 19, ఫిబ్రవరి 26 తేదీల్లో ఈ స్లాట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇక, వీసా రెన్యువల్ కోసం రాతపూర్వక వివరణ, సంబంధిత పత్రాల సమర్పణకు 2024 ఏప్రిల్ 15 వరకు గడువు కల్పిస్తున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ వెల్లడించింది.

**అర్హులు ఎవరంటే...**

ఈ పైలట్ ప్రోగ్రామ్‌లో కేవలం హెచ్-1బీ వీసాలను మాత్రమే రెన్యువల్ చేయనున్నారు. 2020 జనవరి 1 నుంచి 2023 ఏప్రిల్ 1 మధ్య మిషన్ కెనడా జారీ చేసిన వీసాలు, 2021 ఫిబ్రవరి 1 నుంచి 2021 సెప్టెంబర్ 30 మధ్య మిషన్ ఇండియా జారీ చేసిన వీసాలను మాత్రమే రెన్యువల్ చేసుకునేందుకు వీలు కల్పిస్తున్నారు.

ఎలా దరఖాస్తు చేసుకోవాలి

దరఖాస్తుదారులు https://travel.state.gov/content/travel/en/us-visas/employment/domestic-renewal.html వెబ్‌సైట్‌కు వెళ్లి తమ రెన్యువల్ అప్లికేషన్లను సమర్పించవచ్చు. లేదా www.regulations.gov వెబ్‌సైట్‌లో 1400-AF79 అని సెర్చ్ చేసి కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. రెన్యువల్ కోసం దరఖాస్తుదారులు 205 డాలర్లు (అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 17 వేలు) చెల్లించాల్సి ఉంటుంది. ఇది నాన్-రిఫండబుల్ అని విదేశాంగ శాఖ వెల్లడించింది.

**ఇవి తప్పనిసరి**

దరఖాస్తుదారులు గతంలో వీసా అప్లికేషన్ సమయంలో 10 వేలిముద్రలను సమర్పించి ఉండాలి

వ్యక్తిగత ఇంటర్వ్యూ మినహాయింపు కోసం అర్హులై ఉండాలి

దరఖాస్తుదారులు తప్పనిసరిగా ఆమోదం లభించిన, గడువు తీరని **హెచ్-1బీ పిటిషన్ కలిగి ఉండాలి.**

విదేశీ వృత్తి నిపుణులకు అమెరికాలో పని చేయడానికి ఇచ్చే అనుమతి పత్రాన్ని హెచ్-1బీ వీసా అంటారు. సాధారణంగా వాటి గడువు మూడు సంవత్సరాలలో తీరిపోతుంది. దాన్ని మరి మూడు సంవత్సరాలు పొడిగించుకోవడానికి వీసాదారులు అమెరికా నుంచి స్వదేశం తిరిగిరావడమో లేక మరేదైనా దేశానికి వెళ్లి పునరుద్ధరించుకోవడమో చేయాలి. అయితే, ఈ ఏడాది జూన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనకు వచ్చినప్పుడు హెచ్-1బీ వీసాలను అమెరికాలోనే పునరుద్ధరిస్తామని బైడెన్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ క్రమంలోనే తాజాగా పైలట్ ప్రోగ్రామ్‌ను అందుబాటులోకి తెచ్చారు.



# పార్లమెంట్ భద్రత ఇక సిఐఎస్ఎఫ్‌కు

● ఢిల్లీ పోలీసుల నుంచి సిఐఎస్ఎఫ్‌కు బదలీ ● భద్రత వైఫల్యంతో పార్లమెంట్ సెక్యూరిటీపై కేంద్రం కీలక నిర్ణయం ● 13 నాటి ఘటనల నేపథ్యం

న్యూఢిల్లీ : ఇటీవల పార్లమెంట్‌లో జరిగిన భద్రత వైఫల్యం దేశ వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. పటిష్ఠ బందోబస్తు కలిగి ఉండే పార్లమెంట్ భవనం ఆవరణలో, లోక్‌సభలోకి దుండగులు ప్రవేశించి స్మోక్ బాంబులతో దాడి చేయడం యావత్ దేశాన్ని తీవ్ర విస్మయానికి గురి చేసింది. ఈ క్రమంలోనే అత్యంత నిఘా నీడలో ఉండే పార్లమెంట్ భవనంలోకే ఆగంతకులు చొరబడడంతో భద్రత వైఫల్యంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే ఈ ఘటనను సీరియస్‌గా భావించిన కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

ఇక నుంచి పార్లమెంట్‌భద్రతను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)కు అప్పగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఢిల్లీ పోలీస్ విభాగం పార్లమెంట్ భవనం భద్రతను పర్యవేక్షిస్తోంది. తాజాగా ఇటీవల చోటు చేసుకున్న సెక్యూరిటీ వైఫల్యంతో కేంద్రం తీసుకున్న కీలక నిర్ణయంతో ఆ బాధ్యతలను ఢిల్లీ పోలీస్ విభాగం నుంచి సీఐఎస్ఎఫ్‌కు అప్పగించింది. దీంతో ఇప్పటి నుంచి ఢిల్లీ పోలీసులకు బదులుగా సీఐఎస్ఎఫ్ బలగాలు పార్లమెంట్ లోపల, పార్లమెంట్ ఆవరణలో భద్రతను పర్యవేక్షించనున్నాయి. పార్లమెంట్ భవనం లోపలికి ప్రవేశించే వారిని సీఐఎస్ఎఫ్ సిబ్బందే ఫ్రిస్కింగ్ చేయనున్నారు. పార్లమెంట్ కాంప్లెక్స్ భద్రత బాధ్యత లోక్‌సభ సెక్రటేరియేట్ చేతుల్లో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ఇటీవల పార్లమెంట్‌లో చోటు చేసుకున్న భద్రత వైఫల్యం ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. తాజాగా జరుగుతున్న లోక్‌సభ శీతాకాల సమావేశాల సందర్భంగా ఈ నెల 13న పార్లమెంట్ హై సెక్యూరిటీని దాటుకుని దుండగులు లోపలికి ప్రవేశించారు. వారిలో ఇద్దరు వ్యక్తులు పార్లమెంటు ఆవరణలో, మరి ఇద్దరు లోక్‌సభలోకి వెళ్లి స్మోక్ దాడికి పాల్పడిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే పార్లమెంట్ భద్రత మార్పుపై కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## పారదర్శకంగా

# నిర్ణయాలు

● అధికారులకు స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

● వ్యవసాయ, నీటిపారుదల రంగాలపై సమీక్ష



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సాగు నీటి రంగానికి సంబందించి ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ముఖ్యమంత్రి తన నివాసంలో వ్యవసాయ, నీటిపారుదల రంగాలపై మంత్రులు తుమ్మల, ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. 1956 నుంచి 2014 వరకు, 2014 నుంచి 2023 వరకు నిర్మించిన ప్రాజెక్టులు, వాటి నిర్మాణ వ్యయాలు, ప్రాజెక్టుల వారీగా సాగులోకి తెచ్చిన ఆయకట్టు వివరాలను అధికారుల ద్వారా సీఎం తెలుసుకున్నారు. ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన మార్గదర్శకాలు ప్రజలకు తెలియజేసేలా చూడాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని రకాల లెక్కలు పూర్తిగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియకుండా దాచిపెట్టే ప్రయత్నం చేయొద్దని ఒక వేళ అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వంలో ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాల్సిందేనన్న ఉద్దేశంతో ప్రతి అంశాన్ని ప్రజలకు విడమరచి చెబుతున్నామన్నారు. ఈ విషయంలో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి నిజాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలోని సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి పూర్తి స్థాయి నివేదిక అందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి,రఘునందన్ రావు, శేషాద్రి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# విద్యుత్‌పై భగ్గుమన్న సభ

● శ్వేత పత్రం విడుదల ● కేసీఆర్ ఒప్పందాలపై విచారణకు రేవంత్ ఆదేశం ● పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపణ ● ప్రతిపక్ష సవాల్ స్వీకరణ ● జ్యుడీషియల్ విచారణకు ఆదేశాలు ● చత్తీస్‌గడ్ ఒప్పందంపై ముఖ్యమంత్రి సీరియస్ ● మూడు అంశాలపై ఎంక్వయిరీకి సమ్మతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం ప్రకటించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ హయాంలో జరిగిన ఛత్తీస్ ఘడ్ తో జరిగిన విద్యుత్ ఒప్పందం మీద విచారణకు నిర్ణయించారు. జ్యుడిషియల్ విచారణకు శాసనసభలోనే రేవంత్ నిర్ణయం తీసుకున్నారు. విద్యుత్ పరిస్థితుల పైన ప్రభుత్వం సభలో శ్వేతపత్రం విడుదల చేసింది. ఈ చర్చలో భాగంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పైన మంత్రి కోమటిరెడ్డి సంచలన ఆరోపణలు చేసారు. వీటి పైన విచారణకు ఆదేశించాలని జగదీశ్వర్ ప్రభుత్వానికి సవాల్ చేసారు. ఈ చర్చలో జోక్యం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ గత ప్రభుత్వం విద్యుత్ సెంటిమెంట్ అస్త్రంగా మలచుకొని రాజకీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. ఆర్థిక దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. ఛత్తీస్ ఘడ్ తో వెయ్యి మెగావాట్ల ఒప్పందం లోనే విద్యుత్ ఉపయోగించుకున్నా, ఉపయోగించుకోకున్నా డబ్బులు చెల్లించాలని ఉందని వివరించారు. ఈ ఒప్పందం వెనుక నాటి ప్రభుత్వ ఉద్దేశాలు ఏందో విచారణ లో తెలుతాయని వివరించారు. నాడు సభలో ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ వీటి పైన నిలదీసిందని,ప్రభుత్వం సమాధానం చెప్పకుండా తప్పించుకుందని చెప్పుకొచ్చారు.

చర్చ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మధ్య వాడీ వేడీ చర్చ జరిగింది. ముందుగా యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో పెద్ద కుంభకోణం జరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఆరోపించారు. ఇందులో 10 వేల కోట్లను జగదీశ్ రెడ్డి తిన్నారని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి ధీటుగా స్పందించారు. కోమటిరెడ్డి చేసిన ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో లేదా కమిషన్తో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని జగదీశ్ రెడ్డి కోరారు. ఆ విచారణలో దోషులు దొరికితే వాళ్లకు శిక్ష వేయాలన్నారు. లేదంటే ఆధారాలు లేకుండా అసంబద్ధ ఆరోపణలు చేసిన వారికి శిక్ష పడాలన్నారు.దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, మూడు అంశాలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ చేసేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆ విచారణతో పాటు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన ఆరోపణలపై కూడా విచారణ చేయాలన్నారు. వారు చేసిన ఆరోపణలు అసంబద్ధమైతే తప్పకుండా శిక్ష పడాల్సిన అవసరం ఉందని వునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ నాటి ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇవ్వలేదని స్పష్టం చేసారు. ప్రభుత్వం ప్రకటించిన శ్వేత పత్రంలో ప్రస్తుతం విద్యుత్ రంగం అప్పులు 81,016 కోట్లుగా ప్రభుత్వం శాసనసభా వేదికగా ప్రకటన చేసింది. విద్యుత్ రంగం సమస్యల్లో ఉందని వివరించింది. దీనిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఖండిస్తూ నాటి ప్రభుత్వంలో చేపట్టిన సంస్కరణలను వివరించారు.

విద్యుత్‌పై చర్చ సందర్భంగా గురువారం అధికార మరియు విపక్ష సభ్యులు పరస్పరం విమర్శలు చేసుకున్నారు. గత పది సంవత్సరాలలో తాము విద్యుత్ రంగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. తాము చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ప్రభుత్వం శ్వేతపత్రం ద్వారా చేసిన ప్రకటన అబద్ధమని కొట్టిపారేశారు. అయితే అధికారపక్ష సభ్యులు కూడా దీనికి దీటుగా స్పందించారు. విద్యుత్ కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. వేలకోట్ల రూపాయలు చేతులు మారాయని స్పష్టం చేశారు. ఒక దశలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జోక్యం తీసుకొని సభ్యులు హుందాతనంగా వ్యవహరించాలని కోరారు. వ్యక్తిగత విమర్శలకు దిగవద్దని సూచించారు.

# సంక్షోభంలో విద్యుత్ రంగం

### వాస్తవ పరిస్థితులు ప్రమాదకరం

● విద్యుత్ శాఖకు రూ 81,516 కోట్ల అప్పులు ● సభలో శ్వేతపత్రం విడుదల చేసిన ప్రభుత్వం ● ప్రజలకు వాస్తవాలు తెలవాలని లక్ష్యంగా ప్రయత్నిస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటన ● విద్యుత్ రంగాన్ని దివాలా తీయించారని మండిపడ్డ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ● శ్వేత పత్రం తప్పులతడక అంటూ మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ::తెలంగాణ ప్రభుత్వం వరుసగా వివిధ ప్రాధాన్యత గల అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేస్తోంది. అర్థిక పరిస్థితిపైన శ్వేత పత్రం ప్రకటించిన ప్రభుత్వం, గురువారం శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్పై శ్వేతపత్రం విడుదల చేశారు. విద్యుత్ ఉత్పత్తి, ధీంట్లో ఇబ్బందులపై రాష్ట్ర ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలియాలనే ఆలోచనతో శ్వేత పత్రాన్ని ప్రవేశపెడుతున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ శాఖ కు రూ 81,516 కోట్లు ప్రస్తుతం అప్పులు ఉన్నట్లు తేల్చారు.తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితుల పైన ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటించింది. రాష్ట్రంలో విద్యుత్ రంగం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందని డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు. విద్యుదుత్పత్తి సంస్థ (జెన్ కో), విద్యుత్ సరఫరా సంస్థ (ట్రాన్స్ కో), ఉత్తర, దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థలకు ఉన్న 81 వేల కోట్ల రుణాలు, రూ 50 వేల కోట్లకు పైగా నష్టాలు, గత తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న చర్యలను ప్రస్తావించారు. దీని పైన సభలో చర్చ జరిగింది. నాటి మంత్రి జగదీశ్ రెడ్డి 2014 నాటికి జూన్ 2 నాటికి నాలుగు విద్యుత్ సంస్థల ఆస్తులు రూ 44,344 కోట్లు కాగా, రూ 22,423 కోట్ల మేర అప్పులు ఉన్నట్లు వివరించారు. ప్రస్తుతం విద్యుత్ రంగ ఆస్తులు రూ 1,37,570 కోట్లుగా కాగా, అప్పులు రూ 81,516 కోట్లు ఉన్నాయని చెప్పారు. తమ హయాంలో విద్యుత్ సరఫరా నాణ్యతను పెంచామని,24 గంటల విద్యుత్ అందించామని జగదీష్ రెడ్డి చెప్పుకొచ్చారు. చర్చలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్సస్ జగదీష్ రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. రాష్ట్ర ఆర్థిక వురోగతి, అభివృాఎద్ధిలో విద్యుత్ రంగం కీలకపాత్ర పోషిస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. పరిశ్రమల అభివృాఎద్ధికి, వ్యవసాయ రంగం వురోగతికి, సేవారంగం అభివృాఎద్ధికి నమ్మకమైన విద్యుత్ సరఫరాయే వెన్నెముకని అన్నారు. మొత్తంగా చూస్తే ఆర్థిక, నిర్వాహణ పరంగా విద్యుత్ రంగం పరిపుష్టిగా ఉండడం రాష్ట్ర మనుగడకు చాలా అవసరమని అన్నారు. రాష్ట్ర విద్యుత్ రంగ ఆర్థిక పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని, డిస్కంలు రూ. 81 వేల 516 కోట్ల నష్టాల్లో ఉన్నాయని, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థలకు రూ. 28,673 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలు రూ. 28,842 కోట్ల బకాయిలను డిస్కంలకు చెల్లించాల్సి ఉందని, రూ. 14,193 కోట్లు సాగునీటి శాఖ బకాయి ఉందన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో ఇబ్బందులకు ఈ బకాయిలే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం రూ. 14,928 కోట్ల సర్దుబాటు ఖర్చులు చెల్లించక పోవటం డిస్కంల ఆర్థిక పరిస్థితిని కుంగ దీసిందని, దీంతో రోజువారి విద్యుత్ మనుగడకు భారీగా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్ని ఆర్థిక సవాళ్లు ఉన్న వాటిని అధిగమించి నాణ్యమైన విద్యుత్తు అందించటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# ఏలూరులో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న హోమ్ మంత్రి తానేటి వనిత



ఏలూరు, సూర్య బ్యూరో ప్రతినిధి: ఏలూరు లో జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు రాష్ట్ర హోం , విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళ కాళీ కృాఎష్ణ శ్రీనివాస్ (నాని)తో కలిసి పలు సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలను హోంమంత్రి తానేటి వనిత ప్రారంభించారు. కామినేని హస్పటల్స్, రెడ్ క్రాస్ సొసైటీ, ఏలూరు వారి సౌజన్యముతో ఈ శిబిరాలను నిర్వహించారు. ,బ్లడ్ షుగర్, బి.పి. తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. గత నాలుగున్నర ఏళ్ళలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం పథకాలు అందించారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా పాలన సాగించారన్నారు.

ఈ వేదికపై రాజ్యాధికారం పొందిన మహిళలుగా ఇంతమంది మీ ముందు ఉండటానికి కారణం సీఎం జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. రాజ్యాధికారం అంశంలోరాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేసిన ఏకైక నాయకుడు జగనన్న అని కొనియాడారు. 2019లో మహిళల ఆశీస్సులతో సీఎం జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేశారని.. జగనన్న ఆ నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు. ప్రతి ఒక్క కుటుంబం సీఎం జగన్ మోహన్ రెడ్డిని సొంత వ్యక్తిలా భావించారన్నారు. గత పాలకులు ఎప్పుడూ మహిళల సంక్షేమం, సాధికారిత కోసం కృాఎషి చేయలేదని విమర్శించారు. ఇన్ని సంక్షేమ ఫలాలు మళ్ళీ పొందాలంటే రాష్ట్రానికి సీఎంగా మరలా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఉండాలన్నారు. పేదల కోసం ఆలోచించే వై.ఎస్. జగన్ కు ప్రజల ఆశీస్సులు, దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని.. ఆయురారోగ్యాలతో చిరకాలం జీవించాలని హోంమంత్రి తానేటి వనిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, , జడ్పీ సీఈవో కె.ఎస్.ఎస్. సుబ్బారావు, ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు డా కొడాలి రామ్ ప్రసీన్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోనియాను కలిసిన

# కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ

● మాదిగ సామాజిక వర్గం నుండి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన నేత ● జనరల్ సీట్‌లో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన దళిత నేత ● అసెంబ్లీలో హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం లేకపోవడంతో సీనియర్ నేత సర్వేకు ఎమ్మెల్సీగా అవకాశం? ● రేవంత్ టీమ్‌లో మంత్రిగా ఇస్తే రేవంత్‌కు మరింత బలం చేకూరే అవకాశం? ● దళిత(మాదిగ సామాజిక వర్గం) నేతకు పిసిసి కట్టబెడతారా?

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర మంత్రిగా పనిచేసిన సర్వే సత్యనారాయణ ఏఐసీసీ అగ్ర నేత సోనియాగాంధీని కలిశారు. జనరల్ సీట్లో సైతం పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన సర్వే సత్యనారాయణ కేంద్ర మంత్రిగా పనిచేశారు. మంత్రిగా అటు అధిష్టానం ఇటు ప్రజల మెప్పు పొందిన సర్వే సత్యనారాయణ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అది స్థానాన్ని ఒప్పించిన ప్రత్యేకత ఆయనకు ఉంది. ఏఐసిసి అగ్ర నేతలకు దగ్గరగా ఉండే సర్వే సత్యనారాయణ కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుభవంతో పాటు హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, తెలుగు భాషల్లో ప్రావీణ్యం ఉంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీనియర్ కాంగ్రెస్ నేత సర్వే సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోవడంతో మౌనంగా ఉన్నప్పటికీ అధిష్టానంతో టచ్ లో ఉన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ పార్టీ అధిష్టానం తో టచ్ లో ఉండడంతోపాటు ఆయనను పిలిచి రాష్ట్ర రాజకీయాలపై చర్చించినట్లు సమాచారం. ఇందులో భాగంగా సీనియర్ కాంగ్రెస్ నేత సర్వే సత్యనారాయణ ఢిల్లీ వెళ్లి ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ తోపాటు ఇతర నేతలను కలిసి రాష్ట్ర రాజకీయాలపై చర్చలు చెప్పినట్లు సమాచారం. తెలంగాణ ముఖ్యమంత్రి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన సమయంలోనే కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ ఢిల్లీ వెళ్లడంతో సర్వత్ర రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. త్వరలోనే పార్లమెంట్ ఎన్నికలు ఉండడం దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజిగిరి నుండి ప్రాతినిధ్యం వహించిన సర్వే సత్యనారాయణ ఢిల్లీకి వెళ్లి తెలంగాణ రాష్ట్రం నుండి సోనియా గాంధీ పోటీ చేయాలన్న చర్చ జరుగుతున్న తరుణంలో సర్వే ఢిల్లీ టూర్ ప్రాధాన్యత సంతరించుకున్నట్లు తెలుస్తోంది. అనుభవం గడించిన నేతగా సర్వే సత్యనారాయణ ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్గిరి నుండి సోనియా గాంధీ పోటీ చేస్తారా? లేదా సర్వే సత్యనారాయణ తాజా రాజకీయాల నేపథ్యంలో హైదరాబాద్ కోట నుండి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మంత్రి పదవి ఇస్తారా అన్న చర్చ సైతం జరుగుతుంది.

# పార్టీ మారానని అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదు: రాజగోపాల్ రెడ్డి



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తాను పార్టీ మారానంటూ అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదని మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరించారు. ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ... బీఆర్ఎస్ త్వరలో కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు. ఇక ఆ పార్టీని బ్రహ్మదేవుడు కూడా కాపాడలేడన్నారు. తాను ప్రజల కోసమే పార్టీ మారానని, ఒక పార్టీకి రాజీనామా చేసిన తర్వాత మాత్రమే మరో పార్టీలో చేరానని స్పష్టం చేశారు. అలాంటప్పుడు తాను పార్టీ మారానంటూ ఇష్టారీతిన మాట్లాడితే ఊరుకునేది లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకుందని, అభివృద్ధి పేరిట వేలాది కోట్ల రూపాయలు దోచుకున్న చరిత్ర ఆ పార్టీదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ సభ్యులు నిత్యం పార్టీ మార్పుపై విమర్శలు చేస్తున్నారని.. అసలు జగదీశ్ రెడ్డికి వేలాది కోట్ల రూపాయల బంగ్లాలు ఎలా వచ్చాయో చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ అహంకారం చూసిన ప్రజలు ఆ పార్టీని ఓడించి బుద్ధి చెప్పారన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీకి ఇంకా బుద్ధి రాలేదని, అందుకే తమను పార్టీ మారినట్లు పదేపదే అంటున్నారని విమర్శించారు.మరి కేసీఆర్ ఏ పార్టీలో రాజకీయ జీవితం ప్రారంభించారు? ఆ తర్వాత కాంగ్రెస్ నుంచి టీడీపీలోకి ఎలా వచ్చారు? టీఆర్ఎస్ ఎలా స్థాపించారు? అంటే కేసీఆర్‌ది మూడు పార్టీలు మారిన చరిత్ర అని ఆయన విమర్శలు గుప్పించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ నేతలు మరిచిపోవద్దని హితవు పలికారు. నేను మరో పార్టీలోకి వెళ్లి, తిరిగి కాంగ్రెస్ లోకి వచ్చానంటే మీకు మా పార్టీ అధికారంలోకి వస్తుందని అర్థం కాలేదా? నేను పార్టీ మారాక.. మీరు ప్రతిపక్షంలోకి వెళ్లిన విషయం గుర్తుంచుకోవాలి అన్నారు

## ప్రపంచ తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన దగ్గుబాటి పురందేశ్వరి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 5, 6, 7 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగే రెండవ ప్రపంచ తెలుగు మహాసభలు కరపత్రాన్ని గురు వారం ఆంధ్ర ప్రదేశ్ బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి వురందరేశ్వరి ఆవిష్కరించారు. తెలుగు మహాసభలు విజయవంతంగా జరగాలని, నూతన విద్యా విధానం ప్రకారం మాతృాఎభాషలోనే విద్యా విధానం జరుగుతుందని, మాతృాఎభాషలో విద్యా బోధన జరగడం ద్వారా విద్యార్థులు బోధన అంశాలను సులువుగా నేర్చుకోగలరని అవగాహన చేసుకోగలరని అన్నారు. రాజరాజ నరేంద్రుని పట్టాభిషేక జరిగి వెయ్యి సంవత్సరాలైనా సందర్భంలో నన్నయ్య మహాభారతాన్ని తెలుగులోకి అనువాదం కోసం శ్రీకారం చేపట్టివెయ్యి సంవత్సరాలైనా సందర్భంగా రాజమహేంద్రవరంలో ఈ తెలుగు మహాసభలు జరగడం చక్కగా ఉందని, తెలుగు భాషాభిమాను లందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమం హైదరాబాదులోని నివాస గృాఎహంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర సారస్వత పరిషత్ ముఖ్య సంచాలకులు కేశిరాజు రాంపస్రాద్, నాగార్జున అగ్రిటెక్ చైర్మన్ డాక్టర్ కె. వి. ఎల్. ఎన్. రాజు, హైదరాబాద్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆరెకట్ల రాధిక, సింగంశెట్టి సుమ, ఉదయలు పాల్గొన్నారు.

## కరెంట్‌ను బీఆర్ఎస్ నేతలే కనుకొన్నట్లు మాట్లాడుతున్నారు

### బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విసుర్లు




తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః కరెంట్‌ను బీఆర్ఎస్ నేతలే కనుకొన్నట్లుగా మాట్లాడు తున్నారని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో విమర్శలు గుప్పించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం కంటే ముందు విద్యుత్ లేన ట్లుగానే చెప్పడం విడ్డూరమన్నారు. ఇలాంటి శ్వేతపత్రాలు ఆరంభంలోనే ఉంటాయని తాము ఊహించలేదన్నారు. విద్యుత్ వ్యవస్థ మెరుగ్గా ఉండాల్సిందేనని ఆయన అన్నారు. ఏపీలో మోటార్లకు మీటర్లు పెట్టినా... ఉచిత విద్యుత్ ఇస్తోందని వ్యాఖ్యా నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించిందని, అది ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలి? అని ప్రశ్నించారు.

## రేపు టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశం

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ఈనెల 23న గాంధీభవన్ లో టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశం జరుగనుంది. టీపీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన 12 గంటలకు ఈ సమావేశం జరుగనుంది. ఏఐసీసీ ఇంచార్జ్ మానిక్ రావ్ ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శులు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పీఏసీ సభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, ఫ్రంటల్ అధ్యక్షులు సమావేశంలో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రకాశం హాలులో రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు, అధికార ప్రతినిధులతో సమావేశం జరుగనుంది

## కాంగ్రెస్ గెలికి తిట్టించుకుంది: దానం నాగేందర్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః శ్వేతపత్రాలను సభలో పెట్టడం ద్వారా కాంగ్రెస్ తమను గెలికిందని, ఇలా తమను గెలికి తిట్టించుకుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో డిఫెన్స్‌లో పడిపోయిందన్నారు. వారు ఇచ్చిన హామీలను... పథకాలను ఆలస్యంగా అమలు చేయడానికే శ్వేతపత్రాన్ని తెరపైకి తీసుకు వచ్చారని ఆరోపించారు. ప్రభుత్వ అప్పులు బయటపడితే భవిష్యత్తు ఇబ్బంది అవుతుందని వ్యాఖ్యానించారు. హరీశ్ రావు, కేటీఆర్‌ల మాటలకు మంత్రుల కౌంటర్లు సరిపోవడం లేదన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులపై హరీశ్ రావు ఉతికి ఆరేస్తున్నారన్నారు. మంత్రులు అసలు విషయాలు మాట్లాడకుండా పైపైన మాట్లాడి ఏదో చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో జాగ్రత్తగా ముందుకు వెళ్తున్నారని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి పదవి ఆయన చిరకాల వాంఛ అని, ఆ పదవిని ఆయన అంత ఈజీగా వదులుకోరని వ్యాఖ్యానించారు. ఆయన లక్ష్యం పెట్టుకొని మరీ సీఎం అయ్యారని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్లు రిటైర్ అవుతారని తాను రెండేళ్ల క్రితమే చెప్పానన్నారు. కొత్త ప్రభుత్వానికి కొంత సమయమివ్వాలని కేసీఆర్ చెప్పారని తెలిపారు

## సభ హుందాతనం కాపాడాలి

### మాజీ సభాపతి పోచారం సూచన



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః అసెంబ్లీ సమావేశాల్లో విద్యుత్‌పై స్వల్పకాలిక చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సభ హుందాతనం కాపాడాలని ఇరుపక్షాలకు సూచించారు. సీనియర్ సభ్యుల నుంచి కొత్త సభ్యులు నేర్చుకోవాలన్నారు. వ్యక్తిగత దూషణలకు దూరంగా ఉండాలని, మేము... వాళ్లు.. ఎవరూ వ్యక్తిగత దూషణలకు దిగవద్దన్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపై స్పందిస్తూ... ప్రజల తీర్పు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియదని, తప్పు చేయకున్నా కొన్నిసార్లు శిక్ష పడుతుందని వ్యాఖ్యానించారు. కాగా అసెంబ్లీలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఓ సందర్భంలో ఖబడ్దార్ అన్నారు. అయితే రాజగోపాల్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని జగదీశ్ రెడ్డి కోరారు. ఈ సమయంలో సభాపతి ప్రసాద్ కుమార్ కల్పించుకొని... వ్యక్తిగత దూషణలకు దిగవద్దని, సభా మర్యాదలు కాపాడాలని కోరారు. దీంతో రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఇదే సభలో ఎర్రబెల్లి దయాకర రావు ఉరికించి కొడతానని వ్యాఖ్యలు చేశారని, అప్పుడు ఈ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంస్కారం ఎటు పోయింది? అని ప్రశ్నించారు. మా నుంచి అలాంటి వ్యాఖ్యలు రావడానికి మీరే కారణమన్నారు. తొందరపడకండి... పది రోజులే అయింది.. కాస్త ఓపిక పట్టండి అని వ్యాఖ్యానించారు.

# విద్యుత్ రంగ ఆర్థిక పరిస్థితి దారుణం

● రూ. 81 వేల 516 కోట్ల నష్టాల్లో డిస్కంలు ● విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థలకు రూ. 28,673 కోట్ల బకాయిలు

● ప్రభుత్వంలోని వివిధ శాఖలు రూ. 28,842 కోట్ల బకాయిలు ● రూ. 14,193 కోట్లు సాగునీటి శాఖ బకాయి ● విద్యుత్ కొనుగోళ్లలో ఇబ్బందులకు ఈ బకాయిలే ప్రధాన కారణం ● ప్రభుత్వం రూ. 14,928 కోట్ల సర్దుబాటు ఖర్చులు చెల్లించక పోవటం డిస్కంల ఆర్థిక పరిస్థితిని కుంగ దీసింది ● తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి జెన్‌కోలో విద్యుత్ సామర్థ్యం 4,365.26 మెగావాట్లు ● బీఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టి పూర్తి చేసింది కేవలం 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ మాత్రమే ● ఆనాటి నాయకుల ముందు చూపుతో తెలంగాణలో 2,960 మెగావాట్ల విద్యుత్ కేంద్రాలకు అవసరమైన ప్రణాళిక ● అసెంబ్లీలో విద్యుత్‌పై శ్వేతపత్రం విడుదల చేసిన భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆరో రోజు గురువారం ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్‌పై శ్వేతపత్రం విడుదల చేశారు. దీనిపై సభలో లఘు చర్చ జరగనుంది. రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఏ రంగం అభివృద్ధి చెందాలన్న విద్యుత్ అవసరమని.. అలాంటి విద్యుత్ ఉత్పత్తి, ధీంట్లో ఇబ్బందులపై రాష్ట్ర ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలియాలనే ఆలోచనతో శ్వేత పత్రాన్ని ప్రవేశపెడుతున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వురోగతి, అభివృద్ధిలో విద్యుత్ రంగం కీలకపాత్ర పోషిస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. పరిశ్రమల అభివృాఎద్ధికి, వ్యవసాయ రంగం వురోగతికి, సేవారంగం అభివృా ఎద్ధికి నమ్మకమైన విద్యుత్ సరఫరాయే వెన్నెముకని అన్నారు. వైద్య రంగంలో అత్యవసర సేవలకైనా, రవాణా, సమాచార రంగాల మనుగడకైనా నాణ్యమైన విద్యుత్ సరఫరా చాలా ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజల నాణ్యమైన జీవన శైలిని సూచించేది కూడా విద్యుత్ అని ఆయన వ్యాఖ్యానించారు. మొత్తంగా చూస్తే ఆర్థిక, నిర్వాహణ పరంగా విద్యుత్ రంగం పరివుష్టిగా ఉండడం రాష్ట్ర మనుగడకు చాలా అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి జెన్‌కోలో విద్యుత్ సామర్థ్యం 4,365.26 మెగావాట్లుగా ఉందిని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పాటు కన్నా చాలా ముందుగానే.. ఆనాటి నాయకుల ముందు చూపుతో తెలంగాణలో 2,960 మెగావాట్ల విద్యుత్ కేంద్రాలకు అవసరమైన ప్రణాళిక పనులు చేపట్టారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉత్పతి ప్రారంభించిన కొత్త విద్యుత్ కేంద్రాలే తర్వాత కాలంలో తెలంగాణలో నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో కీలక పాత్ర పోషించాయన్నారు. రాష్ట్ర వునర్ వ్యవస్థీకరణ చట్టం రూపకల్పన సమయంలోనే విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యానికి అదనంగా 18 వందల మెగావాట్ల విద్యుత్ వచ్చే విధంగా యూపీయే ప్రభుత్వం సోనియాగాంధీ నాయత్వంలో ప్రత్యేక నిబంధన చట్టంలో రూపొందించడం జరిగిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టి పూర్తి చేసింది కేవలం 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ మాత్రమేనని ఈ ప్రాజెక్టులో ప్రమాణాలకు విరుద్ధంగా సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించటం వల్ల పెట్టుబడి వ్యయం భారీగా పెరిగిందని భట్టి విక్రమార్క అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ వ్యయంలో కేవలం బొగ్గు సరఫరాకు ఏడాదికి 800 కోట్లు అదనంగా అవుతుందని, రాష్ట్ర విద్యుత్ రంగ ఆర్థిక పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని, డిస్కంలు రూ. 81 వేల 516 కోట్ల నష్టాల్లో ఉన్నాయని, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థలకు రూ. 28,673 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలు రూ. 28,842 కోట్ల బకాయిలను డిస్కంలకు చెల్లించాల్సి ఉందని, రూ. 14,193 కోట్లు సాగునీటి శాఖ బకాయి ఉందన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో ఇబ్బందులకు ఈ బకాయిలే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం రూ. 14,928 కోట్ల సర్దుబాటు ఖర్చులు చెల్లించక పోవటం డిస్కంల ఆర్థిక పరిస్థితిని కుంగ దీసిందని, దీంతో రోజువారి విద్యుత్ మనుగడకు భారీగా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్ని ఆర్థిక సవాళ్లు ఉన్న వాటిని అధిగమించి నాణ్యమైన విద్యుత్‌ను అందించటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు



# వేడెక్కిన అసెంబ్లీ పరస్పరం దూషణలపర్వం

● ఎంఐఎం వర్సెస్ కాంగ్రెస్ ● అక్బరుద్దీన్ వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్ ● వెల్ లోకి దూసుకెళ్లిన బిఆర్ఎస్, మజ్లిస్ సభ్యులు ● అక్బరుద్దీన్ ముస్లింల ప్రతినిధి కాదన్న ముఖ్యమంత్రి ● కాంగ్రెస్ మైనార్టీలకు టికెట్లు ఇస్తే ఓడించేందుకు ప్రయత్నించారని ధ్వజం ● బిల్లుల ఎగవేతలో హరీష్ రావు, కేసీఆర్, అక్బరుద్దీన్ ముందంజలో ఉన్నారంటూ వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ఆరో రోజైన గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ వర్సెస్ ఎంఐఎం అన్నట్లుగా సభ జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి , ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ మధ్య మాటల యుద్ధం జరిగింది. సభలో అక్బరుద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము ఎవరికి భయపడేది లేదని,కిరణ్ కుమార్ రెడ్డి జైల్లో పెట్టినా భయపడలేదన్నారు.మరోవైవు, సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అక్బరుద్దీన్ ఎంత సేవు మాట్లాడినా అభ్యంతరం లేదన్నారు. చర్చ పక్కదోవ పట్టకుండా చూడాలన్నారు. అంతేగాక, విద్యుత్ బిల్లుల ఎగవేతలో సిద్దిపేట మొదటి స్థానంలో ఉండగా,రెండు, మూడు స్థానాల్లో గజ్వేల్, హైదరాబాద్ సౌత్ పాతబస్తీ ఉన్నాయని రేవంత్ చెప్పారు. విద్యుత్ శాఖపై శ్వేతపత్రంపై చర్చ సందర్భంగా ఈ మేరకు వ్యాఖ్యానించారు.సిద్దిపేట, గజ్వేల్, హైదరాబాద్ సౌత్ నుంచి ఎన్నికైన వారే గత తొమ్మిదేళ్లు తెలంగాణను పాలించారు. బీఆర్ఎస్, ఎంఐఎం వేరు కాదు. ఇద్దరూ కలిసే పాలించారు. విద్యుత్ కోతలపై ధర్నాలు చేశారా? అని జగదీశ్ రెడ్డి అడిగారు. కామారెడ్డి నియోజకవర్గంలో విద్యుత్ లేక పంటలు ఎండిపోతున్నాయని సబ్ స్టేషన్ వద్ద రైతులు ధర్నా చేశారు. ధర్నాల వార్తల క్లిప్పింగులు ఇవిగో,పరిశీలించుకోండి అంటూ పేపర్ క్లిప్స్ చూపించారు సీఎం రేవంత్.కొత్త ఎమ్మెల్యే అంటూ అధికార పక్షానికి చెందిన ఓ ఎమ్మెల్యేను అక్బరుద్దీన్ వ్యాఖ్యానించడంపై రేవంత్ అసహనం వ్యక్తం చేశారు. అక్బరుద్దీన్ సహచర ఎమ్మెల్యేలను గౌరవించాలన్నారు. సభలో ప్రస్తుతం 57 మంది కొత్తగా ఎన్నకైన ఎమ్మెల్యేలు ఉన్నారు. అధికారంలోకి రాగానే అక్బరుద్దీన్ ను ప్రొటెం స్పీకర్ చేశామన్నారు రేవంత్. ముస్లింల అభివృాఎద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు.అక్బరుద్దీన్ కేవలం ఎంఐఎం అధినేత మాత్రమే. ఆయనను తాము ముస్లిం ప్రతినిధిగా చూడట్లేదన్నారు సీఎం రేవంత్. చాంద్రాయణగుట్టలో హిందువులు కూడా ఆయనకు ఓటు వేశారు. మాకు ఓల్డ్ సిటీ, న్యూ సిటీ అనే తేడా లేదు. తాము అజారుద్దీన్ కు టికెట్ ఇస్తే అక్బరుద్దీన్ ఓడించే ప్రయత్నం చేశారు. షబ్బీర్ అలీని ఎంఐఎం ఓడించాలని చూసింది. బీఆర్ఎస్ దుర్మార్గాలు మిత్రపక్షమైన ఎంఐఎంకు కనిపించలేదా? అని ప్రశ్నించారు సీఎం రేవంత్.బీఆర్ఎస్ ప్రొగ్రెస్ రిపోర్టు మాత్రమే చదువుతున్న అక్బరుద్దీన్కు లోపాలు కనిపించలేదా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వాన్ని అదే పనిగా ఎంఐఎం పొగుడుతూ ఉంటే వినేందుకు తాము సిద్ధంగా లేమన్నారు సీఎం రేవంత్. తెలంగాణ ప్రజలు మీ మిత్రపక్షం బీఆర్ఎస్ ను ప్రతిపక్షంలో కూర్చొబెట్టారన్నారు. బీఆర్ఎస్ తరవున ఎంఐఎం వకాల్తా వుచ్చుకుంటోందని ప్రశ్నించారు. మైనార్టీల విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదన్నారు.గత ప్రభుత్వంలో ఎంఐఎం కూడా ఉంది. ఆ ప్రభుత్వంలో తప్పులకు ఎంఐఎం బాధ్యత కూడా ఉంటుందన్నారు. ఈ క్రమంలో మజ్లిస్, బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ వెల్లోకి దూసుకొచ్చారు. దీంతో గందరగోళం మధ్యనే సీఎం ప్రసంగాన్ని కొనసాగించారు. ఎంఐఎం కథ చెప్పాలంటే పెద్ద చరిత్రే ఉందన్నారు. ఎంఐఎం సీనియర్ నేత పరిపక్వంగా మాట్లాడాలంటూ అక్బరుద్దీన్ కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.సీఎం వ్యాఖ్యలకు అక్బరుద్దీన్ స్పందిస్తూ,రేవంత్ విద్యుత్ బిల్లుల బకాయిలపై మా ట్లాడుతున్నారా? విద్యుత్ శాఖ అప్పులపై మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. దీనికి రేవంత్ సమాధానమిస్తూ సిద్దిపేటలో హరీశ్ రావు, గజ్వేల్లో కేసీఆర్, హైదరాబాద్ సౌత్లో అక్బరుద్దీన్ బాధ్యత తీసుకుని విద్యుత్ బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వానికి సహకరిస్తే, విద్యుత్ శాఖ అప్పుల ఊబిలో నుంచి బయటపడే అవకాశం ఉందన్నారు.మరోవైవు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడేలా సూచనలిస్తారని శ్వేతపత్రం విడుదల చేశామ న్నారు. సీనియర్ సభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. సభలో ఎలా ఉండాలో కొత్త వాళ్లకు సీనియర్ సభ్యు లు చెప్పాలన్నారు. సభా నాయకుడి గురించి అక్బరుద్దీన్ అఖల్ ఉందా? అని వ్యాఖ్యానించడం సరికాదన్నారు. సీనియర్ సభ్యులు హుందాగా మసులుకోవాలంటూ అక్బరుద్దీన్ వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేశారు డిప్యూటీ సీఎం భట్టి.

# నిజా నిజాలు తేల్చండి

● విద్యుత్‌పై జ్యుడిషియల్ విచారణకు సీఎం రేవంత్ ఆదేశం



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః విద్యుత్‌పై జ్యుడిషియల్ విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గురువారం అసెంబ్లీలో విద్యుత్ పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్వేతపత్రం విడుదల చేశారు. దీనిపై సభలో లఘు చర్చ జరుగగా.. విద్యుత్‌పై మూడు అంశాలపై విచారణకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు ఎదురుదాడి చేసినం అని అనుకుంటున్నారని.. తొమ్మిదిన్నర ఏళ్లలో వాస్తవాలను సభ ముందు గత ప్రభుత్వం పెట్టలేదన్నారు. విద్యుత్ శాఖను స్కాన్ చేసి వాస్తవాలను సభ ముందు పెడుతున్నామని తెలిపారు. గత పాలకులు వాస్తవాలను హుందాగా ఒప్పుకోవాలన్నారు. జగదీష్ రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నానని తెలిపారు. విద్యుత్ శాఖలో మూడు అంశాలపై జ్యూడిషియల్ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాన్ని టెండర్లు లేకుండా ఒప్పందం చేసుకున్నారని.. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందంపై ఆనాడే తాము పోరాటం చేస్తే మార్షల్‌తో సభ నుంచి బయటకు పంపారన్నారు. ఛత్తీస్‌గఢ్ ఒప్పందంపై ఓ అధికారి నిజాలు చెప్తే ఆ ఉద్యోగికి డిమోషన్ ఇచ్చి మారుమూల ప్రాంతాలకు పంపారన్నారు. ఛత్తీస్‌ఘడ్ 1000 మెగావాట్ల ఒప్పందం చేసుకున్నారన్నారు. రూ.1362 కోట్ల భారం ఈ ఒప్పందం వల్ల ప్రభుత్వంపై భారం పడిందని తెలిపారు. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాలపై జ్యుడిషియల్ విచారణకు ఆదేశిస్తామని సీఎం తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు కాలం చెల్లిన సంస్థతో ఒప్పందం చేసుకున్నారన్నారు. ఇండియా బుల్స్ కంపెనీకి న్యాయం జరిగిందని... ప్రభుత్వానికి భారం పడిందని తెలిపారు. సబ్ క్రిటికల్ టెక్నాలజీకి కాలం చెల్లినా దాన్ని ఉపయోగించి ప్రభుత్వానికి నష్టం చేశారన్నారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టులో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. భద్రాద్రి, యాదద్రి పవర్ ప్రాజెక్టు పై జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేస్తామన్నారు. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందాలు భద్రాద్రి, యాదాద్రి పవర్ పాయింట్లపై అవినీతి జరిగిందని.. ఆ అవినీతిపై జ్యుడీషియల్ విచారణ చేస్తామన్నారు. భద్రాద్రి కాలం చెల్లిపోయిందని.. యాదాద్రి నుంచి ఒక్క మెగావాట్ల పవర్ ఉత్పత్తి చెయ్యలేదన్నారు. 24 గంటల కరెంట్‌పై అఖిల పక్షంతో నిజనిర్ధారణ కమిటీ వేద్దామన్నారు. జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయాలని మాజీ మంత్రి కోరిన కోరిక మేరకు విచారణ చేయాలని తాను ఆదేశాలిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు

## సీఎంతో నల్గొండ ఎమ్మెల్యేల భేటీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ::పోలీస్ ఉద్యోగాల భర్తీలోజీవో నెం.46పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు గురువారం వినతిపత్రం సమర్పించారు. జీవో నుంచి కోడ్ నెం.24 టి ఎస్ ఎస్ పి(5000) మినహాయించాలని కోరారు. అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్ లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి స్థానిక నిరుద్యోగుల ఇబ్బందులను ఆయన దృాఎష్టికి తీసుకెళ్లారు. సి డి1, సి డి2 ప్రకారం ఫలితాలు ప్రకటించి మెరిట్ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. తప్పుడు ప్రశ్నలను తొలగించి మళ్లీ ఫలితాలు ఇవ్వాలన్న హైకోర్టు తీర్పును అమలు జరిగేలా చూడాలన్నారు. చాలా జిల్లాల్లో మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లాల్లోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సంతకం చేసిన లేఖను ముఖ్యమంత్రికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కుందూరు జై వీర్ రెడ్డి, పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బాలు నాయక్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బీర్ల ఐలయ్య, మందుల సామ్యూల్, బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## యస్.సి.ఇ.ఆర్ .టి లోని అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:పాఠశాల విద్యలో ప్రముఖ పాత్ర వహించవలసిన యస్.సి.ఇ.ఆర్. టి లో ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, వుస్తక రచయితలు ఉండాల్సిన చోట ఎలాంటి వ్రాత పరీక్ష లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఫారిన్ సర్వీస్, వర్క్ డిప్యూటేషన్ ఓరల్ డిప్యూటేషన్ పేరుతో అర్హతలేని కొంత మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారని , వారు విద్యా వ్యవస్థను పక్కదారి పట్టిస్తున్నారని విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశంకు టిపిటియప్ రాష్ట్ర కమిటీ పక్షాన వినతి పత్రం ఇచ్చారు. ఏ కార్యక్రమం చేయతలపెట్టిన, తన అనుయాయులతో టీం చేసుకొని రాష్ట్ర విద్యాశాఖ అధికారులకుగాని, జిల్లా విద్యశాఖాధికారులకుగాని సంబంధం లేకుండా నియమించుకుంటున్నారు. ఇటీవల సిపిడి ల పేరుతో జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్)లలో ప్రతి జిల్లాలో సుమారు 16 మంది వరకు అనుయాయుల జాబితాను వారే తయారు చేసి డి. ఇ. ఓ.లకు పంపారు. సిపిడి లుగా నియమించబడిన వారిలో చాలా మంది బోధనతో సంబంధం లేని వారు ఉన్నారు. వారు అనునిత్యం ట్రైనింగులు, పర్యటనల పేరుతో పాఠశాలలో బోధన చేయకుండా బోధన చేస్తున్న వారిని కించపరుస్తూ వ్యాఖ్యానాలు చేస్తున్నారు. వీరికి ఎస్ సిఇఆర్టిలో తానే సర్వస్వంగా వ్యవహరించే వ్యక్తి యొక్క అండదండలు ఉన్నాయి. అది చాలక సుమారు 10 నుండి 15 మంది ఉపాధ్యాయులు ఎస్సీఈఆర్టీ లో డిప్యూటేషన్పై నియమించబడిన వారు పర్యటన పేరుతో ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇంకా విద్యా శాఖకు సమాంతర వ్యవస్థగా వ్యవహరిస్తున్నారు. వారు అక్కడే సుదీర్ఘకాలం కొనసాగే విధంగా అనేక అసంబద్ధ, అసమగ్ర ట్రెయినింగ్ కార్యక్రమాలు రచిస్తున్నారు. యస్సిఇఆర్టీ లో ఏళ్ళ తరబడి నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, సిపిడి (కంటిన్యూయస్ ప్రొఫెషనల్ డెవెలప్మెంట్) వ్యవస్థను రద్దు చేసి డిప్యూటేషన్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారి వారి పాఠశాలలకు పంపి బోధన అభ్యసన కార్యక్రమంలో పాల్గొనేటట్టు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష , ప్రధానకార్యదర్శులు వై. అశోక్ కుమార్, పి. నాగిరెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు.



# దూసుకువస్తున్న కొత్త కరోనా

## జెఎన్-1 పేరుతో వ్యాప్తి చెందుతున్న వైనం

**కరోనా మహమ్మారి మరోసారి ప్రపంచాన్ని వణికిస్తోంది. ఈసారి జెఎన్-1 పేరుతో వ్యాప్తి చెందుతోంది. ఈ కరోనా కొత్త వేరియంట్‌తో యూపీ, కేరళల్లో గడిచిన 24 గంటల్లో ఐదుగురు మరణించినట్లు కొన్ని నేషనల్ ఛానెళ్లు వార్తలు ప్రచురించాయి. మరీ ముఖ్యంగా కేరళలో వేగంగా వ్యాప్తి చెందుతుందని.. గత 24 గంటల్లోనే 127 కొత్త కేసులు నమోదైనట్లు తెలిపారు. దీంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అలర్ట్ జారీ చేస్తున్నాయి. జాగ్రత్తలు పాటించాలని, వెంటిలేషన్ ఉన్న ప్రదేశాల్లో ఉండాలని, తరచూ చేతులు కడుక్కోవాలని సిఫార్సు చేస్తున్నారు. కరోనా కేసుల్లో పెరుగుదల నమోదవుతున్న క్రమంలో ఆరోగ్య నిపుణులు పలు సలహాలు చేస్తున్నారు. కొవిడ్ కొత్త వేరియంట్ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యున్ని సంప్రదించాలని సూచిస్తున్నారు.**

మరోసారి ప్రపంచ దేశాలను వణికించేందుకు కరోనా మహమ్మారి సిద్ధమైనట్లే కనిపిస్తోంది. గత కొంత కాలంగా దాదాపుగా కనుమరుగై పోయిన కొవిడ్ కేసులు ఇటీవలి కాలంలో మళ్లీ పెరుగుతుండటం భయాన్ని రేకెత్తిస్తోంది. మరోవైపు.. ప్రపంచ వ్యాప్తంగా కొవిడ్ సబ్ వేరియంట్ అయిన జేఎన్ 1 విస్తరిస్తుండటం తీవ్ర కలవరపాటుకు గురి చేస్తోంది. అయితే ఇది భారత్‌లోకి కూడా ప్రవేశించడంతో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. పంచ వ్యాప్తంగా జేఎన్ 1 కోవిడ్ వేరియంట్ వేగంగా విస్తరిస్తోంది. ఈ జేఎన్ 1 వేరియంట్‌ను 2023 సెప్టెంబర్‌లో తొలిసారి అమెరికాలో గుర్తించారు. ఈ సబ్ వేరియంట్‌కు చెందిన 15 కేసుల్ని చైనాలో కూడా గుర్తించారు. అయితే ప్రస్తుతం చైనాలో కొవిడ్ కేసుల పెరుగుదలకు ఈ వేరియంట్ కారణమని చైనా అధికారులు అనుమానిస్తున్నారు. ఇక ఈ జేఎన్ 1 వేరియంట్ ఇమ్యూనిటీకి కూడా చిక్కదని నిపుణులు పేర్కొంటున్నారు. ఒమిక్రాన్ సబ్ వేరియంట్ బీఏ.1.86 లేదా పిరోలా వేరియంట్‌కు.. జేఎన్.1 వేరియంట్‌ను సబ్ వేరియంట్ అని చెబుతున్నారు. అయితే భారత్‌లోకి కూడా ప్రవేశించిన ఈ జేఎన్ 1 కొవిడ్ వేరియంట్ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కేరళలోని 78 ఏళ్ల మహిళలో ఆ వైరస్ ఆనవాళ్లను డాక్టర్లు గుర్తించారు. అయితే ఈ వేరియంట్ చాలా వేగంగా వ్యాపిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

### 38 దేశాల్లో వ్యాప్తి

పిరోలా అనే వేరియంట్ ఇప్పటికే దాదాపు 38 దేశాల్లో వ్యాప్తి చెందిందని నిపుణులు చెబుతున్నారు. ఈ 38 దేశాల్లో మన దేశం కూడా ఉంది. తాజాగా భారత్‌లో కరోనా కేసులు మళ్లీ పెరగడానికి ఈ వేరియంట్ కారణమని తెలుస్తోంది. సీడీసీ ప్రకారం బీఏ.2.86 వేరియంట్‌కు 20 మ్యుటేషన్లు ఉన్నట్లు గుర్తించారు. స్పైక్ ప్రోటీన్ల స్టడీ ఆధారంగా ఆ విషయాన్ని అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుతం వ్యాపిస్తున్న జేఎన్.1.. బీఏ.2.8 వేరియంట్లలో ఉన్న స్పైక్ ప్రోటీన్లలో కేవలం ఒక్క మార్పు మాత్రమే ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ జేఎన్ 1 వేరియంట్ గురించి నేషనల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోవిడ్ టాస్క్ ఫోర్స్ కో చైర్మెన్ రాజీవ్ జయదేవన్ స్పందించారు. ఈ వేరియంట్ చాలా వేగంగా వ్యాప్తి చెందుతుందని.. అది ఇమ్యూనిటీని కూడా తప్పించుకుని మానవుని శరీరంలోకి చేరుతుందని పేర్కొన్నారు.

### తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తం

కరోనా కొత్త వేరియంట్ కేసులతో తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. తాజాగా జెఎన్-1 లక్షణాలతో ఉన్న రోగులను గుర్తించినట్లు తెలిసింది. వీరికి ప్రత్యేకంగా చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో గడిచిన 24 గంటల్లో 925 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా.. కొత్తగా 6 కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. దీంతో రాష్ట్రంలో కొవిడ్ కేసుల సంఖ్య 19కి చేరింది. గడిచిన 24 గంటల వ్యవధిలో ఈ మహమ్మారి నుంచి ఒకరు కోలుకున్నట్లు వైద్యారోగ్య శాఖ బులిటెన్‌లో పేర్కొంది. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో 19 మంది ఐసొలేషన్‌లో ఉన్నారని తెలిపింది . టెస్టులు చేయించిన 54 మంది రిపోర్టులు రావాల్సి ఉందని ఆరోగ్య శాఖ తెలిపింది.అయితే ఏ జిల్లాల్లో కొత్త వేరియంట్ రోగులను గుర్తించారన్నది తెలియాల్సి ఉంది. మరోవైపు కరోనా చికిత్సలకు నోడల్ కేంద్రంగా ఉన్న గాంధీ ఆస్పత్రి సిబ్బంది కూడా అప్రమత్తమై.. కొవిడ్ కేసుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎప్పుడు రోగులు వచ్చినా చికిత్సలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు తెలిపారు. సాధారణ రోగుల కోసం 30 పడకలు, గర్భిణుల కోసం మరో 20 ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు.

### ఏపీలోనూ ముందు జాగ్రత్తలు

పొరుగు రాష్ట్రం తెలంగాణలో కరోనా కొత్త వేరియంట్ కేసులు 14 నమోదు కాగా, ఏపీలోనూ ఆందోళన మొదలైంది. దీంతో ఆరోగ్యశాఖ అప్పరమత్తం అయ్యింది. అయితే, ఏపీలో ఇప్పటివరకూ కొత్తగా ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాలేదని వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు అన్నారు. అయితే, కేరళ వంటి రాష్టాల్లో కొత్త కేసులు వెలుగు చూస్తున్న నేపథ్యంలో మనం అత్యంత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. శబరిమల్కె యాత్రకు వెళ్లే భక్తులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగ సీజన్ల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఎలాంటి వ్యాధి లక్షణాలు కనిపించినా, స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకుని ఆరోగ్య పరిస్థితి నిర్ధారించుకోవాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో ఉన్న విలేజ్ క్లినిక్స్ అన్నింటికీ యాంటీజెన్ టెస్ట్ కిట్స్ ఇప్పటికే అందజేశామని, అక్కడ ఏద్కైనా పాజిటివ్ నిర్ధారణ అయితే, దానిని ఆర్టీపీసీఆర్ టెస్టుకు పంపేందుకు వీలుగా రాష్ట్రంలోని 11 వైద్య కళాశాలల్లో పరీక్షలకు అవసరమైన సౌకర్యాలు సిద్ధంగా ఉంచామన్నారు. అక్కడ కూడా పాజిటివ్ అని తేలితే విజయవాడలోని జీనోమ్ సీక్వెన్సింగ్ కు పంపి వేరియంట్ ను గుర్తించి వైరస్ వ్యాప్తి నిరోధానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడిరచారు మాస్క్ ధరించడం, జన సమూహం ఉన్న ప్రాంతాల్లో ఫిజికల్ డిస్టెన్స్ పాటించాలని సూచిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని అంటున్నారు. ఏపీలో 33 వేలకు పైగా ఆక్సిజన్ బెడ్స్, 6 వేలకు పైగా ఐసీయూ బెడ్స్, వెంటిలేటర్స్, కొవిడ్ మందులకు కొరత లేదని అధికారులు స్పష్టం చేశారు.





### ప్రజలు మాస్కులు ధరించాలి

కరోనా వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని తగిన ఏర్పాట్లు చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. కేరళలో రెండు వారాల క్రితం కొవిడ్ కొత్త వేరియంట్ జేఎన్-1 వెలుగు చూసిన నేపథ్యంలో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే పండగల సీజన్ దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని.. మాస్కులను ధరించాలన్నారు. విపత్కర పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని చెప్పారు.

### భయపడొద్దు

ఈ కొత్త వేరియంట్‌కు సంబంధించి తాజాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ కీలక ప్రకటన చేసింది. ఈ వేరియంట్ గురించి పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. జేఎన్1 వేరియంట్ ప్రజల ఆరోగ్యంపై పెద్దగా ప్రభావం చూపదని తేల్చి చెప్పింది. దీనిని 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్'గా వర్గీకరించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ వేరియంట్ ప్రభావం చాలా తక్కువగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. అందుబాటులో ఉన్న వ్యాక్సిన్లు జేఎన్.1తోపాటు ఇతర వేరియంట్ల నుంచి కూడా రక్షణ కల్పిస్తాయని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది.



### 8 నెలల తర్వాత

తెలంగాణలో దాదాపు 8 నెలల తర్వాత వైద్యారోగ్య శాఖ మరోసారి కొవిడ్ బులెటిన్ విడుదల చేసింది. ఈ బులెటిన్ ప్రకారం 402 పరీక్షలు నిర్వహించగా, కొత్త కొవిడ్ కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకూ 14 కేసులు యాక్టివ్ గా ఉన్నట్లు చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోనే ఎక్కువగా కేసులు నమోదు కావడంతో పలు గేటెడ్ కమ్యూనిటీల్లో మాస్కులు, శానిటైజేషన్లు మళ్లీ ప్రారంభించారు. అలాగే, పలు కార్పొరేట్ సంస్థలు సైతం తమ ఉద్యోగులను కొవిడ్ ప్రోటోకాల్ పాటించేందుకు సిద్ధంగా ఉండాల్సిందిగా అలర్ట్ చేస్తున్నాయి. అటు, నగరంలోని గాంధీ, నల్లకుంట ఫీవర్, చెస్ట్ ఆస్పత్రులతో పాటు మరో 2 ఆస్పత్రుల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైన పీపీఈ కిట్లు, డిస్పోజబుల్ బెడ్ షీట్లు, మాస్కులు, శానిటైజర్లు అన్నీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

### దేశంలో 2,669 కేసులు

దేశం వ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్నాయి. కేంద్రం చెబు తున్న లెక్కల ప్రకారం దేశంలో 2,669 కేసులు ఉన్నాయి. జెఎన్.1 కోవిడ్ వేరియంట్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి మరింత ప్రమాదకరంగా మారింది. కొత్త వేరియంట్ ఓమిక్రాన్ లక్షణాలను పోలి ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇది తేలికపాటిదే అయినప్పటికీ రూపం మార్చుకున్నప్పుడు కొత్త లక్షణాలను పొందుతుందని అంటున్నారు. అలాగని కొత్త వేరియంట్‌ను తేలికగా తీసుకోవద్దని, దాని బారిన పడకుండా ఉండాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గతంలో కోవిడ్ అరికట్టడానికి వ్యాక్సిన్ సహాయపడినా.. కొత్త వేరియంట్ భిన్నంగా ఉండటం అందరిలోనూ ఆందోళన కలిగిస్తోంది.

### 'వీరు అప్రమత్తంగా ఉండాలి'


జ్వరం, జలుబు, గొంతు సమస్యలు పెరుగుతున్న తరుణంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండడంతో ప్రజల్లోనూ తీవ్ర ఆందోళన నెలకొంది. కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 కారణంగా కేసులు పెరుగుతున్నాయని, మాస్కులు ధరించి అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం సూచించింది. చలి జ్వరం, జలుబుతో ఇబ్బంది పడుతున్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. పదేళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్లు దాటిన వారు, గర్భిణులు అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని స్పష్టం చేస్తున్నారు. వీలైనన్ని ఎక్కువ సార్లు చేతులు కడుక్కోవాలని, తప్పనిసరైతే ప్రయాణాలు చేయాలని పేర్కొంటున్నారు. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, శ్వాసలో ఇబ్బందులు ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. పిల్లలు, వృద్ధులు ఉన్ని దుస్తులు ధరించాలని, ఇంటి లోపల వేడిగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు.

### అయ్యప్ప భక్తులకు అలర్ట్

ప్రతిరోజూ భాగ్య నగరం నుంచి పలు రాష్ట్రాలకు రాకపోకలు సాగించేవారు అధిక సంఖ్యలో ఉంటారు. ముఖ్యంగా కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు రాకపోకలు అధికంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు ప్రయాణించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులు పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఏమాత్రం అనారోగ్య సూచనలున్నా ప్రయాణాలు మానుకోవాలని, వైద్యులను సంప్రదించాలని స్పష్టం చేస్తున్నారు.



### లక్షణాలు ఇవే..



ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం.. ఈ కొవిడ్ సబ్ వేరియంట్ లక్షణాలు చాలా తేలికపాటివి, మితమైనవి. ఈ వేరియంట్ బారిన పడిన వ్యక్తుల్లో ముఖ్యంగా కనిపించే లక్షణాలు. జ్వరం, ముక్కు కారటం, గొంతు నొప్పి, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఆకలి లేకపోవడం, వికారం, విపరీతమైన అలసట, జీర్ణాశయాంతర సమస్యలు, సాధారణంగా చలి కాలంలో శ్వాసకోస ఇబ్బందులు వస్తాయి. ఇలాంటి ఇబ్బందులు వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్లను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# షాకింగ్! అంపైర్‌ను బెదరించాడు



### టామ్ కరన్‌పై నిషేధం

సిడ్నీ : ఐపీఎల్ వేలంలో ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ టామ్ కరన్‌ను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు సొంతం చేసుకున్న సంగతి విదితమే. ఆ ప్లేయర్ కోసం ఆర్సీబీ రూ. 1.50 కోట్లు వెచ్చించింది. అయితే, టామ్ కరన్ నిషేధానికి గురయ్యాడు. అంపైర్‌ను బెదరించిన నేరంలో వివాదాల్లో చిక్కుకున్నాడు. అసలు ఏమి జరిగిందంటే... బిగ్ బాష్ లీగ్‌లో టామ్ కరన్ సిడ్నీ సిక్సర్స్ తరపున ఆడుతున్నాడు. ఈ నెల 11న హోబర్ట్ హరికేన్స్–సిడ్నీ సిక్సర్ మ్యాచ్‌కు ముందు టామ్ కరన్ చేసిన పనికి 'క్రికెట్ ఆస్ట్రేలియా' అతనిపై వేటు వేసింది. ఆ మ్యాచ్ ప్రారంభానికి ముందు వార్మప్ టైమ్‌లో టామ్ కరన్ పిచ్‌పై కొంత భాగం పరుగెత్తాడు. అలా చేయవద్దని అక్కడ ఉన్న అంపైర్ సింబాలిక్‌గా సూచించాడు. టామ్ కరన్ అంతటితో ఆగకుండా అంపైర్‌ను ఢీకొనేలా వేగంగా పరుగెత్తాడు. అంపైర్ పక్కకు తప్పించుకోవడంతో ఎటువంటి ప్రమాదమూ జరగలేదు. కానీ ప్రవర్తన నియమావళి ప్రకారం టామ్ కరన్ నేరానికి పాల్పడినట్లుగా క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. నాలుగు మ్యాచ్‌ల మేర నిషేధం విధించింది. అయితే, ఈ తీర్పుపై సిడ్నీ సిక్సర్స్ అపీల్‌కు వెళ్లనున్నది. బిగ్ బాష్ లీగ్‌లో ప్రతి జట్టు 10 మ్యాచ్‌లు ఆడుతుంది.

# ఐపీఎల్ వేలంలో కోహ్లి 42, బుమ్రా 35 కోట్లు పలుకుతారు

- ఐపీఎల్ వేలంలో ఆసీస్ ప్లేయర్లకు కోట్ల రూపాయలు
- బీసీసీఐ తీరుపై మాజీ క్రికెటర్లు ఫైర్



న్యూఢిల్లీ : ప్రపంచంలోనే ధనిక లీగ్‌గా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు పేరు ఉంది. ఈ లీగ్ ద్వారా ఎంతో మంది భారత ప్లేయర్లు వెలుగులోకి వచ్చారు. దేశవాళీ టోర్నీల్లో సత్తా చాటిన వారిని కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపిస్తాయి. తుది జట్టులో ఏడుగురు భారత ఆటగాళ్లు కచ్చితంగా ఉండాలనే నిబంధన కూడా భారత ప్లేయర్లకు కలసి వచ్చింది. అయితే, మంగళవారం (19న) జరిగిన ఐపీఎల్ 2024 వేలం మాత్రం ఎంతో మంది భారత ఫ్యాన్స్‌ను నిరాశ పరిచింది. ఈ వేలంలో ఆసీస్ పేసర్లు కోట్లాది రూపాయల డబ్బులు కొల్లగట్టారు. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు రూ. 24.75 కోట్లకు ఆసీస్ లెఫ్ట్ హ్యాండ్ పేసర్ మిచెల్ స్టార్క్‌ను కొనుగోలు చేసింది. 8 ఏళ్ల తరువాత లీగ్‌లో అడుగు పెట్టనున్న ఇ పేసర్‌ను కొనుగోలు చేసేందుకు ఫ్రాంఛైజీలు పోటీ పడ్డాయి. గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు అతని కోసం ఆసక్తి చూపడంతో ఐపీఎల్ చరిత్రలోనే ఏకంగా అత్యధిక ధర సొంతం చేసుకున్న ఆటగాడిగా స్టార్క్ నిలిచాడు. ఇక ప్యాట్ కమిన్స్ సైతం రూ. 20.50 కోట్లు దక్కించుకున్నాడు. సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు అతనిని సొంతం చేసుకుంది. అయితే, ఇతర దేశాల ఆటగాళ్లకు ఈ స్థాయిలో ధర పలకడం పట్ల టీమిండియా ఫ్యాన్స్, టీమిండియా మాజీ ప్లేయర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్టార్క్ దాదాపు రూ. 25 కోట్లు సొంతం చేసుకోవడంపై నెటిజన్లు నోరు వెళ్లబెడుతున్నారు.

మొత్తంగా ఒక్కో ఫ్రాంఛైజీ ఆటగాళ్ల కోసం రూ. 100 కోట్ల పర్సు ఉంటుంది. అందులో దాదాపు 25 శాతం ఒక్క ప్లేయర్ కోసమే వెచ్చించడం ఎంత వరకు సబబు అని కామెంట్లు చేస్తున్నారు. టీమిండియా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా కంటే ఎక్కువగా విదేశీ ఆటగాళ్లకు ఇవ్వడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కోహ్లి, ధోనీ, రోహిత్, బుమ్రా, హార్దిక్ పాండ్యా, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్‌కు సైతం ఆయా ఫ్రాంచైజీలు సుమారు రూ. 15 కోట్ల వర్సు అందజేస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్టార్క్, కమిన్స్ కోసం ఫ్రాంఛైజీలు భారీ మొత్తంలో ఖర్చు చేయడంపై టీమిండియా ఫ్యాన్స్ గుర్రుగా ఉన్నారు. టీమిండియా ఆటగాళ్ల కంటే విదేశీ ప్లేయర్లకు ఎక్కువ డబ్బు దక్కడంపై టీమిండియా మాజీ ప్లేయర్ సురేశ్ రైనా అసంతృప్తి వ్యక్తం చేశాడు. మహమ్మద్ షమీ, సురేశ్ రైనా, రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా వంటి ప్లేయర్లు స్టార్క్, కమిన్స్ కంటే తక్కువ మొత్తం తీసుకుంటున్నారని వ్యాఖ్యానించాడు. ఇక విరాట్ కోహ్లి వేలంలోకి వస్తే రూ.42 కోట్లు పలుకుతాడని టీమిండియా మాజీ ప్లేయర్ ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు. జస్‌ప్రీత్ బుమ్రా రూ. 35 కోట్లు దక్కించుకుంటాడని జోస్యం చెప్పాడు. ఇది ఇండియన్ ప్రీమియర్ లీగ్. భారత ఆటగాళ్లకు తక్కువగా, విదేశీ ప్లేయర్లకు ఎక్కువ డబ్బు ఇవ్వడం ఎటువంటి సంకేతాలు ఇస్తుంది? 'రాబోయే కాలంలో బుమ్రా 'నన్ను జట్టు నుంచి విడుదల చేయండి. వేలంలోకి వెళతాను' అని ముంబయి ఇండియన్స్‌ను అడిగితే ఎలా ఉంటుంది ? కోహ్లి కూడా ఇలాగే చేస్తే బాగుంటుందా?' అని ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించాడు.



#### దిగ్గజ క్రికెటర్ ఎంఎస్ ధోనీ రికార్డు

## బద్దలు కొట్టిన కేఎల్ రాహుల్

- ప్రస్తుత క్యాలెండర్ ఏడాది 2023లో వన్డే ఫార్మాట్‌లో వెయ్యి పరుగులు పూర్తి చేసుకున్న రాహుల్
- 14 ఏళ్ల తరువాత ఈ రికార్డు సాధించిన రెండవ భారత వికెట్‌కీపర్‌గా నిలిచిన స్టార్ బ్యాట్స్‌మన్
- ఇండియా, దక్షిణాఫ్రికా మధ్య మూడో వన్డేలో ఫీట్ సాధించిన కేఎల్

పార్ల్ : చక్కటి ఫామ్‌లో ఉన్న టీమిండియా వికెట్‌కీపర్ కేఎల్ రాహుల్ సంచలనం సృష్టించాడు. ఇండియా – దక్షిణాఫ్రికా మూడవ వన్డే మ్యాచ్‌లో 21 పరుగులు చేసి ఔట్ అయిన ఈ వికెట్ కీపర్ ప్రస్తుత క్యాలెండర్ ఏడాది 2023లో 1000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. దీనితో దాదాపు 14 ఏళ్ల తరువాత వన్డే ఫార్మాట్‌లో ఒక క్యాలెండర్ ఏడాదిలో 1000 పరుగులు సాధించిన తొలి భారతీయ వికెట్‌కీపర్‌గా రాహుల్ నిలిచాడు.

అతని కంటే ముందు టీమిండియా మాజీ దిగ్గజం ఎంఎస్ ధోనీ పేరిట ఈ రికార్డు ఉంది. వన్డేల్లో ఒక ఏడాది వెయ్యి వన్డే పరుగులు సాధించిన తొలి ఇండియన్ వికెట్‌కీపర్‌గా మహీ రికార్డు సృష్టించాడు. దాదాపు 14 ఏళ్ల తరువ్వాత మళ్లీ ఈ ఫీట్ సాధించిన వికెట్‌కీపర్ కేఎల్ రాహుల్ కావడం విశేషం. కాగా పార్ల్ వేదికగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య మూడవ వన్డే మ్యాచ్‌లో రాహుల్ ఈ రికార్డు అందుకున్నాడు.

# ఐపీఎల్ వేలంలో చిత్రవిచిత్రాలు

- 5 సిక్సర్లు బాదిన రింకూ సింగ్‌కు 55 లక్షలు
- ఆ ఓవర్ బౌలింగ్ చేసిన యశ్ దయాళ్‌కు 5 కోట్లు

న్యూఢిల్లీ : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 వేలం విజయవంతంగా ముగిసింది. ఈ వేలానికి మొత్తం 333 మంది ప్లేయర్లు రాగా, వారిలో 72 మందిని ఫ్రాంచైజీలు సొంతం చేసుకున్నాయి. వారిలో భారత ప్లేయర్లు 42 మంది, 30 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. వారి కోసం మొత్తంగా రూ. 239.45 కోట్లు ఖర్చు చేశాయి. పది ఫ్రాంచైజీలు కూడా వేలంలో తమ ప్లాన్లు అమలు చేసేందుకు ప్రయత్నించాయి. అయితే, కొందరు ఆటగాళ్లు కోటీశ్వరులు కాగా, మరికొందరు అమ్ముడు పోకుండా మిగిలిపోయారు. కొందరు ఆటగాళ్లను వేలంలోకి వచ్చి లాభపడగా, మరి కొందరు మాత్రం వేలంలోకి రాకుండా ఉండిపోయామే అని అలోచించే పరిస్థితి ఏర్పడింది. ఈ మాటకు సరిగ్గా సరిపోయే రెండు పేర్లు యశ్ దయాళ్, రింకూ సింగ్. అసలు ఏమి జరిగింది ? 2023 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు ఒక మ్యాచ్‌లో తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో చేజింగ్‌లో చివరి ఓవర్‌లో వరుసగా 5 సిక్సర్లు బాది కోల్‌కతాకు సంచలన విజయం అందించాడు రింకూ సింగ్. ఆ ఓవర్ వేసింది యశ్ దయాళ్. రింకూ దెబ్బకు యశ్ దయాళ్ అనారోగ్యం బారిన పడ్డాడు. మళ్లీ కోలుకునేందుకు చాలా సమయం పట్టింది. ఆ ఇన్నింగ్స్



తరువాత రింకూ సింగ్ ఫేట్ మారిపోయింది. దెబ్బకు భారత సెలక్టర్ల నుంచి పిలుపు అందుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో తనదైన శైలిలో చెలరేగిపోతున్నాడు. ఇక అసలు విషయానికి వస్తే, ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు గుజరాత్ టైటాన్స్ యశ్ దయాళ్‌ను జట్టు నుంచి విడిచిపెట్టింది. దీనితో అతడు వేలంలోకి వచ్చాడు. ఇతర జట్లతో పోటీ పడి మరి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు యశ్ దయాళ్‌ను రూ. 5 కోట్లకు సొంతం చేసుకుంది. దీనితో దెబ్బకు దయాళ్ కోటీశ్వరుడైపోయాడు. ఇక సీన్ కట్ చేస్తే, ఒక ఓవర్‌లో 5 సిక్సర్లు సమర్పించుకున్న బౌలర్ రూ. 5 కోట్ల ధర పలికితే, ఆ 5 సిక్సర్లు కొట్టిన ఆటగాడు మాత్రం రూ. 55 లక్షల జీతం మాత్రమే తీసుకుంటున్నాడు.

# ఐపీఎల్ వేలంలో కావ్య మారన్ సూపర్ హిట్

హైదరాబాద్ : ఐపీఎల్ వేలంలో కావ్య మారన్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ ఆటగాళ్లపై బిడ్ వేసింది. ప్లేయర్స్‌ను కొనుగోలు చేశాక చిరునవ్వులు చిందిస్తూ అందరి కళ్లను తన వైపే తిప్పుకుంది. మంగళవారం దుబాయి వేదికగా జరిగిన ఐపీఎల్ 2024 సీజన్ మినీ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆ సీఈఓ ఓన్ టీమ్ హెడ్ కోచ్ డానియల్ వెటోరి, టీమ్ స్పిన్ కోచ్ ముత్తయ్య మురళీధరన్‌తో కలసి ఆక్షన్‌లో పాల్గొన్నది. ఆ సమయంలో క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ ఆటగాళ్లపై బిడ్ వేసింది. ప్లేయర్స్‌ను కొనుగోలు చేసిన తరువాత చిరునవ్వులు చిందిస్తూ అందరి కళ్లను తన వైపే తిప్పుకుంది. ఫ్యాన్స్ కావ్య పాప అని పిలుచుకునే ఆ క్యూటెస్ట్ లేడీ తాజా వేలంలో టీమ్‌ను బలోపేతం చేయడానికి సాహసోపేతమైన, తెలివైన నిర్ణయాలు కొన్ని తీసుకుంది. ఆమె ఒక బాస్‌లా ప్లేయర్లను కొనుగోలు చేసింది. దీనితో నెటిజన్లు ఆమెపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. బిస్కెట్లు, స్నాక్స్ తినడానికికే వాళ్లు వేలానికి హాజరవుతారనే ట్రోల్స్‌కు తాజాగా కావ్య పాప చెక్ పెట్టింది. ఈ వేలం మొత్తంలో ఆమెదే పైచేయి అని చెప్పవచ్చు. ఐపీఎల్ వేలంలో కావ్య రియాక్షన్స్, ఎక్స్‌ప్రెషన్స్ వీడియోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ట్రావిస్ హెడ్ సొంతమైన తరువాత కావ్య మారన్ చిరునవ్వులు చిందిస్తూ కనిపించింది. ఆమె క్యూటెస్ట్ స్మైల్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలకు బ్యాక్‌గ్రౌండ్ సాంగ్స్ జత చేసి మరీ ఫ్యాన్స్ నెట్టింట వైరల్ చేస్తున్నారు. వేలంలో ఈసారి రూ. 20 కోట్ల మార్క్ దాటింది. కావ్య నేతృత్వంలోని ఈ ఫ్రాంఛైజీ వన్డే ప్రపంచ కప్ చాంపియన్, ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్‌ని రూ. 20.50 కోట్లకు కొనుగోలు చేసి ఆశ్చర్యపరిచింది. చరిత్రలో రూ. 20 కోట్ల మార్కు దాటిన మొదటి ఆటగాడిగా కమ్మిన్స్ నిలిచాడు.

రూ. 6.8 కోట్లకు మరొక ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ను కూడా కావ్య టీమ్‌లో చేర్చుకుంది. శ్రీలంక ఆల్‌రౌండర్ వనిందు హసరంగా కోసం సర్‌ప్రైజింగ్ డీల్ చేసింది. అతను ఇటీవలి కాలంలో వైట్ బాల్ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు, కానీ ఎస్ఆంహెచ్ మాత్రమే హసరంగాపై ఆసక్తి కనబరిచింది. కావ్య హసరంగాను కేవలం రూ. 1.5 కోట్ల బేసిక్ ధరకు కొనుగోలు చేసింది. అతనిని తక్కువ ధరకే సొంతం చేసుకున్న తరువాత ఆమె పెద్ద స్మైల్ కూడా ఇచ్చింది. ఆమె నవ్విన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దానిని చూసి నెటిజన్లు తెగ ముచ్చట పడుతున్నారు. వేలంలో టీమ్ ప్రదర్శన పట్ల కావ్య మారన్ ఆనందం వ్యక్తం చేశారు. చాలా మంది అభిమానులు ఆమె నాయకత్వం, విజన్‌ను ప్రశంసించారు. కొందరు వేలం రోజును కావ్య మారన్ డే అని




కూడా పిలిచారు. మరికొందరు ఆమె అందాన్ని ప్రముఖ నటి రష్మిక మందన్నతో పోల్చారు. టీమ్ 2013 నుంచి ఐపీఎల్‌లో ఆడుతోంది, 2016లో ఒకసారి ఫైనల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరును ఓడించి టైటిల్ గెలుచుకుంది. అయితే, గత సంవత్సరం ఈ జట్టు ప్లేయర్స్ పేలవమైన పర్ఫామెన్స్‌తో నిరాశపరిచారు. 14 మ్యాచ్‌లలో కేవలం నాలుగు గెలిచి పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచారు. 2024లో కొత్త, మెరుగైన స్క్వాడ్‌తో తిరిగి పుంజుకోవాలని ఆశిస్తున్నారు.

# అయ్యను మించిన కొడుకు

## అచ్చం తండ్రిలా!

- రాహుల్ ద్రవిడ్ కుమారుడి బ్యాటింగ్ స్టైల్ వైరల్ వీడియో వైరల్
- కూచ్ బెహర్ ట్రోఫీ టోర్నీలో భాగంగా జమ్మూ కాశ్మీర్‌తో మ్యాచ్
- బ్యాటింగ్‌లో 90 పరుగులు చేసి మూడు వికెట్లు పడగొట్టిన సమిత్
- తండ్రి జీన్స్ పోత పోసినట్లు వచ్చాయని అభిమానుల కామెంట్లు

మైసూరు : టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ తనయుడు సమిత్ దుమ్ము రేపాడు. కూచ్ బెహర్ అండర్ 19 ట్రోఫీ టోర్నమెంట్‌లో కర్నాటక జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ద్రవిడ్ వారసుడు జమ్మూ కాశ్మీర్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. అతను త్రుటిలో శతకాన్ని చేజార్చుకున్నా 98 పరుగులతో జట్టుకు భారీ స్కోర్ అందించాడు. సమిత్ ద్రవిడ్ సూపర్ బ్యాటింగ్‌తో ఆ మ్యాచ్‌లో కర్నాటక ఇన్నింగ్స్ 130 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జమ్మూ కాశ్మీర్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 170 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కర్నాటక తొలి ఇన్నింగ్స్‌లో 100 ఓవర్లలో 5 వికెట్లకు 480 పరుగులు చేసింది.

ఐదవ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన సమిత్ ద్రవిడ్ కార్తీకేయ కేపీతో కలసి 233 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. కార్తీకేయ కేపీ 163 బంతుల్లో 175 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 98 పరుగులతో సత్తా చాటిన సమిత్ ద్రవిడ్‌పై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. సమిత్ బౌలింగ్‌లోను సత్తా చాటి మూడు వికెట్లు పడగొట్టాడు. అద్భుతమైన కవర్ డ్రైవ్ షాట్స్‌తో సమిత్ తండ్రి ద్రవిడ్‌ను తలపించాడని అభిమానులు కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. అతని ఫ్రంట్ ఫుట్ షాట్లు, కవర్ డ్రైవ్‌లు చూసిన వారు అతనిలో తండ్రి జీన్స్ పోత పోసినట్లు కనిపిస్తున్నాయని



ప్రశంసలు కురిపిస్తున్నారు. అయ్యను మించిన కొడుకు అని కొనియాడుతున్నారు. ఇదే టోర్నీలో ఉత్తరాఖండ్‌తో జరిగిన మ్యాచ్‌కు రాహుల్ ద్రవిడ్ సతీ సమేతంగా హాజరయ్యాడు. కొడుకు బ్యాటింగ్‌ను వీక్షించాడు. అయితే, ఆ మ్యాచ్‌లో సమిత్ ద్రవిడ్ 27, 28 పరుగులు మాత్రమే చేశాడు.

ఆ మ్యాచ్‌కు రాహుల్ ద్రవిడ్ హాజరైన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రస్తుతం రాహుల్ ద్రవిడ్ సౌతాఫ్రికా పర్యటనలో ఉన్నాడు. ఈ నెల 26 నుంచి సౌతాఫ్రికాతో టీమిండియా ఆడే రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌పై ఫోకస్ పెట్టాడు. ప్రాక్టీస్ క్యాంప్‌ను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నాడు. ఆ సిరీస్ గెలవడమే లక్ష్యంగా పెట్టుకున్న రాహుల్ ద్రవిడ్ వన్డే సిరీస్‌కు కూడా దూరంగా ఉన్నాడు. వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ పరాజయంతో రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్ట్ ముగియగా బీసీసీఐ మరొక ఏడాది పొడిగించింది. ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో పరాజయం అనంతరం రెస్ట్ తీసుకున్న ద్రవిడ్ ఆ సమయంలో తన కొడుకు ఆడే మ్యాచ్‌లకు సతీమణితో కలసి హాజరయ్యాడు.

# అందుకే రుతురాజ్‌ను పక్కన పెట్టాం

- రజత్ పటీదార్ అరంగేట్రం
- టీమిండియా కెప్టెన్ కేఎల్ రాహుల్

పార్ల్ : సౌతాఫ్రికాతో గురువారం మూడవ వన్డే మ్యాచ్‌లో టీమిండియా మళ్లీ టాస్ ఓడిపోయింది. టాస్ గెలిచిన సౌతాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ సిరీస్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లలో టీమిండియా టాస్ ఓడిపోవడం గమనార్హం. ఊహించినట్లుగానే చివరి మ్యాచ్‌లో యువ ప్లేయర్, ఆర్సీబీ స్టార్ రజత్ పటీదార్‌కు అవకాశం దక్కింది. ఈ మ్యాచ్‌తో రజత్ పటీదార్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. రుతురాజ్ గైక్వాడ్ వేలికి గాయం కావడంతో అతనిని తప్పించవలసి వచ్చిందని టీమిండియా తాత్కాలిక కెప్టెన్ కేఎల్ రాహుల్ తెలిపాడు. సీనియర్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు రెస్ట్ ఇచ్చామని చెప్పిన రాహుల్ యుజ్వేంద్ర చాహల్ తుది జట్టులోకి వచ్చాడని చెప్పాడు. 'ఈ మ్యాచ్‌కు తుది జట్టులో రెండు మార్పులు చేశాం. రజత్ పటీదార్ ఈ మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేస్తున్నాడు. రుతురాజ్ గైక్వాడ్ వేలి గాయంతో బాధ పడుతుండడంతో అతని స్థానంలో రజత్ పటీదార్ జట్టులోకి వచ్చాడు. ఇక కుల్దీప్ యాదవ్‌కు రెస్ట్ ఇవ్వగా యుజ్వేంద్ర చాహల్ జట్టులోకి వచ్చాడు. ముందుగా బ్యాటింగ్ చేయడం ఇబ్బంది ఏం లేదు. రెండు ఇన్నింగ్స్‌ల్లో వికెట్ ఒకేలా ఉండే అవకాశం ఉంది. గత మ్యాచ్‌లో మంచి పోజిషన్‌లో ఉన్న మేము చివర్లో తడబడ్డాం. 40 పరుగుల వ్యవధిలోనే 5 వికెట్లు కోల్పోవడం మా విజయావకాశాలను దెబ్బ తీసింది. ఈ రోజు శుభారంభం అందుకోవాలని భావిస్తున్నాం. కుర్రాళ్లకు ఇది మరొక అవకాశం. గత రెండు మ్యాచ్‌లలోని పిచ్ కంటే ఇది బాగుంది. ఈ మ్యాచ్‌లో మేము భారీ స్కోర్ చేస్తామని భావిస్తున్నాం' అని కేఎల్ రాహుల్ చెప్పుకొచ్చాడు. టాస్ గెలిచిన ఎయిడెన్ మార్క్‌రమ్



చేజింగ్‌లో తమ సత్తా తెలుసుకునేందుకు బౌలింగ్ ఎంచుకున్నామని చెప్పాడు. 'ఎటువంటి మార్పులూ లేకుండా బరిలోకి దిగుతున్నాం. వీలైనంత తక్కువ స్కోర్‌కు భారత్‌ను కట్టడి చేయడం మా ప్రణాళిక. ఈ మైదానం చాలా పెద్దది. బౌండరీలు బాదడం కంటే పరుగెత్తడం చాలా ముఖ్యం' అని మార్క్‌రమ్ చెప్పుకొచ్చాడు.

భారత్ : సంజూ శాంసన్, సాయి సుదర్శన్, రజత్ పటీదార్, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్, ఆవేశ్ ఖాన్, ముఖేష్ కుమార్.

సౌతాఫ్రికా : రీజా హెండ్రిక్స్, టోనీ డీ జోర్జీ, రాసీ వాన్ డెర్ డస్సెన్, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెన్ (కీపర్), డేవిడ్ మిల్లర్, వియాన్ ముల్డర్, కేశవ్ మహరాజ్, నండ్రే బర్గర్, లిజాడ్ విలియమ్స్, బ్యూరన్ హెండ్రిక్స్.

# డంకీ ఫస్ట్ డే ఫస్ట్ షో..
## గైటీ గెలాక్సీలో అభిమానుల హంగామా



బాలీవుడ్ బాద్షా షారూక్ ఖాన్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రాజ్‌కుమార్ హిరాని కాంబినేషన్‌లో రూపొందిన భారీ చిత్రం డంకీ. ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం గురువారం (డిసెంబర్ 21) రోజున గ్రాండ్ రిలీజైంది. తొలిసారి షారూక్, రాజ్‌కుమార్ హిరాని కాంబోలో వచ్చిన సినిమా కావటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీ ఫస్ట్ డే ఫస్ట్ షోను ముంబైలోని సింగిల్ స్క్రీన్ థియేటర్ గైటీ గెలాక్సీలో ఉదయం 5 గంటల 55 నిమిషాలకు ప్రారంభించారు. థియేటర్ ముందు షారూక్ ఖాన్ భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. తొలి ఆట కావటంతో డోలు, బాణా సంచాలతో వచ్చిన ఫ్యాన్స్, ప్రేక్షకులు సందడి చేశారు. థియేటర్‌లో ఓ పండుగ వాతావరణాన్ని సృష్టించారు. థియేటర్‌లో చేసిన హంగామాకు సంబంధించిన వీడియోను అభిమానులు సోషల్ మీడియాలో షేర్ చేశారు.

# రాఘవ రెడ్డి... ఆకట్టుకుంటోన్న ట్రైలర్



శివ కంఠనేని, రాశి, నందితా శ్వేత ప్రధాన పాత్రధారులుగా రూపొందుతోన్న చిత్రం రాఘవ రెడ్డి. స్పేస్ విజన్ నరసింహా రెడ్డి సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యూజిక్ బ్యానర్పై సంజీవ్ మేగోటి దర్శకత్వంలో కె.ఎస్.. శంకర్ రావ్, జి. రాంబాబు యాదవ్, ఆర్. వెంకటేశ్వర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమా ట్రైలర్ను మేకర్స్ విడుదల చేశారు. రాఘవ రెడ్డి ట్రైలర్ను గమనిస్తే.. పక్కా మాస్ అండ్ కమర్షియల్ ఫార్మేట్ ఎలిమెంట్స్తో తెరకెక్కింది. సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ అయిన కథానాయకుడు.. తప్పు జరిగితే సహించని అతని వ్యక్తిత్వం కారణంగా డ్యూటీ పరంగా మంచి పేరు తెచ్చుకుంటాడు. అయితే వ్యక్తిగత జీవితంలో కొన్ని సమస్యలు వస్తాయి. ఆ సమస్యలేంటి? నిజాయతీగా ఉండటం వల్ల తను ఏం పోగొట్టుకున్నాడు? డ్యూటీలో తనెంత సిన్సియర్గా ఉంటాడు.. విలన్ని హీరో ఎలా భరతం పడతాడు.. ఇలాంటి ఎమోషనల్, యాక్షన్ అంశాలతో రాఘవరెడ్డి సినిమాను తెరకెక్కించారని అర్థమవుతుంది. శివ కంఠనేని, రాశి, నందితా శ్వేత, పోసాని, అజయ్ ఘోష్, అజయ్, రఘుబాబు, శ్రీనివాస్ రెడ్డి వంటి స్టార్స్ తమదైన నటనతో ఆకట్టుకున్నారు. సంజీవ్ మేగోటి – సుధాకర్ మారియో సంగీత సారథ్యం వహించిన ఈ చిత్రానికి ఎస్.ఎన్.హరీష్ సినిమాటోగ్రఫీ అందించారు.

# ఫిబ్రవరి 9 ఊరు పేరు భైరవకోన



హీరో సందీప్ కిషన్, ట్యాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ రెండవ సారి కలిసి చేస్తున్న ఫాంటసీ అడ్వెంచర్ ఊరు పేరు భైరవకోన 2024లో విడుదల కానున్న క్రేజీ, మోస్ట్ అవైటెడ్ చిత్రాలలో ఒకటి. హాస్య మూవీస్ బ్యానర్పై రాజేష్ దండా నిర్మిస్తుండగా, ఎకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా ఈ చిత్రానికి సహ నిర్మాత. ఈ సినిమా విడుదల తేదీకి సంబంధించిన అప్డేట్తో వచ్చారు మేకర్స్. ఊరు పేరు భైరవకోన ఫిబ్రవరి 9, 2024న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో సందీప్ కిషన్ మంత్రదండం పట్టుకుని కనిపించిన యాక్షన్ సీక్వెన్స్ చాల క్యూరియాసిటీని పెంచింది. రెండు నెలల్లో సినిమా రాబోతుంది కాబట్టి మేకర్స్ త్వరలో ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేయనున్నారు. ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. ప్రస్తుతం చిత్రీకరణ హైదరాబాద్లో జరుగుతోంది. ఊరు పేరు భైరవకోనలో సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ వుండబోతుంది. టీజర్ సినిమా ప్రిమైజ్ ని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందించారు. మొదటి రెండు పాటలు– నిజమే నే చెబుతున్నా, హమ్మా హమ్మా ఇప్పటికే చార్ట్బస్టర్గా నిలిచాయి.

# విక్టర్ ది నెక్స్ట్ గాడ్ టైటిల్ లాంచ్



అమేజింగ్ గ్లోబల్ మూవీ మేకర్స్ పతాకంపై విక్టర్ ది నెక్స్ట గాడ్ టైటిల్ లోగో లాంచ్ కార్యక్రమం గురువారం ఫిల్మ్ ఛాంబర్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్సటైల్ సీనియర్ నటుడు సుమన్ విచ్చేసి విక్టర్ ది నెక్స్ట గాడ్ ' మూవీ టైటిల్ ను లాంచ్ చేసారు. డైరెక్టర్ ప్రీతమ్ మాట్లాడుతూ... ఇదొక మెసేజ్ ఓరియంటెడ్ మూవీ.. ప్రపంచం లోనే మొదటి స్థానం లో తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఉంది. 4.కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా రానుంది. కంట్రీలో షూట్ జరగనుంది. అన్నీ కంట్రీ నటులను కలువు కొని దాదావు 200. మందిని ఈ సినిమాలో తీసుకోవ డం జరుగుతోంది. త్వరలో మరిన్ని వివరాలు ప్రకటిస్తామని తెలిపారు.

ప్రొడ్యూసర్ వడ్లపట్ల చౌదరి మాట్లాడుతూ.. ప్రీతమ్ ను నేనే ఇంట్రడ్యూస్ చేశా.. సింగిల్ లైన్ స్టోరీ నచ్చి చాలా మంది రియల్టర్స్ సపోర్టుగా వచ్చి సినిమా చేయడం జరిగింది. ఈ సినిమాతో ఇండస్ట్రీ లో మంచి గుర్తింపు తెచ్చుకుంటాడు ప్రీతమ్ అని తెలిపారు.

# భారీ సెట్‌లో నా సామిరంగ టైటిల్ సాంగ్



కింగ్ నాగార్జున అక్కినేని మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ నా సామిరంగ షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ చిత్రానికి విజయ్ బిన్ని దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం స్టూడియోలో వేసిన భారీ సెట్లో నా సామిరంగ టైటిల్ సాంగ్ని చిత్రీకరిస్తున్నారు. ఆస్కార్ అవార్డ్ విజేతలు ఎంఎం కీరవాణి ఫుట్ ట్యాపింగ్ ట్యూన్ కంపోజ్ చేయగా చంద్రబోస్ లిరిక్స్ అందిస్తున్నారు.

ఈ మాస్ నంబర్లో నాగార్జునతో పాటు అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కూడా అలరించనున్నారు. సినిమాకే పెద్ద ఆకర్షణగా నిలవనున్న ఈ పాట చిత్రీకరణలో 300 మంది డ్యాన్సర్లు పాల్గొంటున్నారు. దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు.

టీజర్లో నాగార్జునతో అల్లరి నరేష్, రాజ్ తరుణ్ స్క్రీన్ షేర్ చేసుకోవడం అభిమానులకు ఆనందాన్ని కలిగించింది. టీజర్ కి అద్భుతమైన స్పందన వచ్చింది. ముగ్గురిపై పాట థియేటర్స్‌లో అదిరిపోయేలా వుంటుంది.

నాగార్జున, ఎంఎం కీరవాణి, చంద్రబోస్ల బ్లాక్బస్టర్ కాంబినేషన్లో మ్యూజిక్ ఆల్బమ్ అన్ని మ్యూజిక్ చార్ట్లలో టాప్ లో వుంది.

నాగార్జున సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్పై శ్రీనివాస చిట్టూరి హై బడ్జెట్తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి శివేంద్ర దాశరథి సినిమాటోగ్రఫీ అందించారు.

# యాత్ర 2 నుంచి స్పెషల్ పోస్టర్ విడుదల




మహి వి రాఘవ్ దర్శకత్వంలో త్రీ ఆటమ్ లీవ్స్, వీ సెల్యూలాయిడ్, శివ మేక సంయుక్తంగా నిర్మిస్తోన్న చిత్రం యాత్ర 2. ఇందులో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి పాత్రలో మలయాళం సూపర్ స్టార్ మమ్ముట్టి, వై.ఎస్.జగన్ పాత్రలో కోలీవుడ్ స్టార్ జీవా నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సినిమాలో ప్రముఖ పాత్రల లుక్స్కి సంబంధించిన పోస్టర్స్ను మేకర్స్ విడుదల చేస్తూ వచ్చిన మేకర్స్ తాజాగా వై.ఎస్.జగన్ పాత్రను చేస్తున్న కోలీవుడ్ స్టార్ జీవా లుక్ పోస్టర్ను విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పుట్టినరోజు సందర్భంగా యాత్ర 2 నుంచి స్పెషల్ పోస్టర్ విడుదల చేయటం విశేషం. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర ఆధారంగా యాత్ర చిత్రాన్ని తెరకెక్కించారు. అత్యంత ప్రజాదరణను పొందిన ఈ చిత్రంకు కొనసాగింపుగా, వైఎస్.ఆర్ తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా నాయకుడిగా ఎదిగిన తీరుని, 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్లో జరిగిన రాజకీయ ఘటనల ఆధారంగా ఇప్పుడు యాత్ర 2ని తెరకెక్కిస్తున్నారు. యాత్ర చిత్రాన్ని ఫిబ్రవరి 8, 2019లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. అలాగే ఇప్పుడు యాత్ర 2 ని కూడా అదే తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నారు, 2024 ఫిబ్రవరి 8న ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతుంది.

# డెవిల్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి



డిఫరెంట్ మూవీస్‌ని చేస్తూ హీరోగా తనదైన ఇమేజ్ సంపాదించుకున్న కథానాయకుడు నందమూరి కళ్యాణ్ రామ్ లేటెస్ట్ మూవీ డెవిల్. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ ట్యాగ్ లైన్. సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ హీరోయిన్స్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక నిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ ఎత్తున విడుదలవు తుంది. రీసెంట్‌గా విడులదైన డెవిల్ మూవీ ట్రైలర్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. పీరియాడిక్ జోనర్లో రిలీజ్ అవుతున్న ఈ చిత్రం ఆడియెన్స్‌కి ఓ సరికొత్త సినిమా టిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది. లేటెస్ట్‌గా ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికేట్‌ను పొందింది. 2 గంటల 26 నిమిషాలుగా రన్ టైమ్‌ను ఫిక్స్ చేశారు. డెవిల్ సినిమాపై పాజిటివ్ టాక్ రావ టంతో అందరూ ఎంతో ఆస క్తిగా ఎదురు చూస్తున్నారు. కళ్యాణ్ రామ్ స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులను మెప్పించ నున్నాయి. దీంతో పాటు డ్రామా, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఆడియెన్స్‌ని అలరించ నున్నాయి.

# బర్నింగ్ స్టార్ పక్కన పాయల్



అవకాశాల కోసం పాయల్ రాజుపుట్ ఎంతలా ప్రయత్నాలు చేస్తుందే కళ్ల ముందు కనిపిస్తూనే ఉంది. 'ఆర్ ఎక్స్ 100' తో టాలీవుడ్ కి పరిచయమైన అమ్మడు అటుపై కొన్ని సినిమాల్లో నటించినా అమ్మడికి కలిసి రాలేదు. తెలుగుతోపాటు కన్నడలోనూ నటించింది. కానీ ఏవి పాయల్ కి పేరు తీసుకురాలేదు. అందం.. అభినయం..మంచి నటి అని పేరున్నా అవకాశాలు అందుకోవడంలో మాత్రం వెనుకబడే ఉంది. దీంతో లాభం లేదనుకున్న అమ్మడు అవకాశాలివ్వండిన డైరెక్ట్ గా అడగడం మొదలు పెట్టింది. 'మంగళవారం' చిత్రంలో పాయల్ మెయిన్ లీడ్ కి ఎంపికైంది? అంటే కారణం అలా అడిగి అవకాశం అందుకోవడం వల్లే. దర్శకుడు అజయ్ భూపతి వేరే హీరోయిన్ కోసం వెతుకుతుండగా...ఆవిషయం పాయల్ కి తెలిసి ఆ ఛాన్స్ నాకివ్వండి....అవసరం మేర టెస్ట్ షూట్ చేసి తీసుకోండని దర్శకుడిని అభ్యర్థించింది. ఆమెతో ఉన్న పరిచయం సహా ఆ పాత్రకి సెట్ అవ్వడంతో 'మంగళవారం'లో ఛాన్స్ అందుకుంది. ఇటీవల రిలీజ్ అయిన ఆ సినిమా మంచి విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే 'కాంతార–2' టీమ్ కూడా నటీనటులు కావాలని ప్రకటించింది. దీంతో పాయల్ వెంటనే లైన్ లోకి ఆ ఛాన్స్ నాకివ్వండి నేను నటిస్తాను అని పబ్లిక్ ప్లాట్ ఫాం సోషల్ మీడియా వేదికగా కోరింది. మరి పాయల్ ని వాళ్లు కన్సిడర్ చేస్తారా? లేదా? అన్నది తెలియదు గానీ..పాయల్ మాత్రం ఎంతో ఓపెన్ గా అవకాశం అడిగి తన ప్రయత్న లోపం లేదనిపించింది.

# స్టార్ హీరో నటవారసురాలు ఎంట్రీ

బాలీవుడ్ లో వరుసగా నటవారసులు తెరకు పరిచయం అవుతు న్నారు. ఇటీవలే ది ఆర్చీస్ సిరీస్‌తో కింగ్ ఖాన్ షారూఖ్ నటవారసురాలు సుహానా ఖాన్, అమితాబ్ బచ్చన్ మనవడు అగస్త్య నందా వెండితెరకు పరిచ యం అయ్యారు. ఇంత లోనే ఇప్పుడు అజయ్ దేవగన్– కాజోల్ దంపతుల నటవారసురాలు నైసా దేవగన్ బాలీవుడ్ ఆరంగేట్రం గురించి హిందీ మీడియాలో ఆసక్తికర చర్చ సాగుతోంది. సెలబ్రిటీ పార్టీల్లో నిరంతర చర్చల్లో నిలుస్తున్న నైసా బరిలోకి వచ్చేస్తోందని యూత్‌లోను ముచ్చట సాగుతోంది. కానీ ఇప్పుడు వారి ఊహకు భిన్నమైన సమాధానం దేవగన్ నుంచి వచ్చింది. కరణ్ చాట్ షో 'కాఫీ విత్ కరణ్ 8' తాజా ఎపిసోడ్లో చిరకాల స్నేహితులు అజయ్ దేవగన్ –రోహిత్ శెట్టి ప్రత్యక్షమయ్యారు. అజయ్, రోహిత్లు దాదావు 33 ఏళ్లుగా స్నేహితులు. ఇప్పుడు వారు తమ పిల్లలు తమ బాలీవుడ్ వారస త్వాన్ని ముందుకు తీసుకె ళ్లడం గురించి మాట్లా డారు. అయితే నైసా ఆరంగేట్రం గురించి దేవగన్ షాకిచ్చే విషయం చెప్పారు. తన కూతురు నైసాకు ఇప్పట్లో సినిమా రంగం లోకి వచ్చే ఆలోచన లేదని అజయ్ దేవగన్ అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044